ప్రజాశక్తి

గురువారం 14 నవంబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పసి మనసులపై ఫీజుల గాయం

- ఆర్‌టిఇ అడ్మిషన్లకు ఫీజుల ఒత్తిడి
- తోటి పిల్లల ముందే నిలదీత
- నిర్దాక్షిణ్యంగా ఇళ్లకు పంపుతున్న యాజమాన్యాలు
- తీవ్ర ఆందోళనలో తల్లిదండ్రులు
- ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురు చూపులు

ప్రజాశక్తి-గుంటూరు

ఇటీవల వల్లూరి వారితోటలోని ప్రముఖ కార్పొరేట్ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న విద్యార్థిని పాఠశాల నుండి అర్థాంతరంగా ఇంటికి పంపించారు. విద్యార్థి తల్లి పాఠశాలకు వెళ్లి అడిగితే... ఫీజు కడితేనే పాఠశాలకు రానిస్తామని, లేదంటే రానిచ్చేది లేదని ఖరాకండిగా చెప్పారు. పరీక్ష ఉందని రాసి వెళతానని చెప్పినా వినలేదు. తమ పిల్లవాడికి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అడ్మిషన్ వచ్చిందని, తాము ఫీజు కట్టలేమని తల్లి చెప్పినా అదీ పట్టించుకోలేదు. ఇప్పుడా విద్యార్థి పాఠశాల మానేసి ఇంట్లోనే ఉన్నాడు. ఫీజు విషయంలో ఇదే విద్యార్థిని రకరకాలుగా అవమానించారని తెలుసుకొని ఆ తల్లి బోరున విలపించారు. ఇటీవల ఆ విద్యార్థి తండ్రి ప్రమాదానికి గురై చికిత్స తీసుకుంటున్నాడు. ఈ విషయాలు చెప్పినా కనికరం లేకుండా యాజమాన్యం వ్యహరించింది. అధికారులు చెప్పినా ప్రయోజనం లేకుండా పోయింది. ప్రభుత్వం ఉచితంగా అడ్మిషన్లు కల్పించిన వారందరి పరిస్థితి దాదాపుగా ఇదే

విధంగా ఉంది.

విద్యాహక్కు చట్టం (ఆర్‌టిఇ) ప్రకారం జారీ చేసిన ఉత్తర్వులు రద్దు కావటంతో వివిధ కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో సదరు ఉత్తర్వుల ప్రకారం అడ్మిషన్లు పొందిన విద్యార్థుల తల్లిదండ్రుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఆర్‌టిఇ కింద ప్రభుత్వం సామాజికంగా, ఆర్థికంగా విద్యార్థులను ఎంపిక చేసి, వివిధ పాఠశాలల్లో అడ్మిషన్లు కల్పించింది. గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో రూ.9500, పట్టణ ప్రాంతాల్లో రూ.11500 ఫీజును నిర్దేశించి చెల్లిస్తామని చెప్పింది. ఈ విధంగా సుమారు 2 వేల మంది వరకూ ఉమ్మడి

2లో

కన్నబాబుకు పారిశుధ్య కార్మికుల వినతి

ప్రజాశక్తి - తుళ్లూరు

వినతిపత్రం ఇస్తున్న పారిశుధ్య కార్మికులు, నాయకులు

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్‌మెంట్ ప్రత్యేక కార్యదర్శి కన్నబాబును పారిశుధ్య కార్మికులు బుధవారం కలిసి తమ సమస్యలను ఏకరువు పెట్టారు. అసెంబ్లీ, సచివాలయంలో పారిశుధ్య విధులు నిర్వర్తిస్తున్న కార్మికుల వెతలను కన్నబాబుకు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు వివరించి వినతిపత్రం ఇచ్చారు. గతంలో 185 మంది పారిశుధ్య కార్మికులు విధుల్లో ఉండేవారని, అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడం లాంటి ప్రత్యేక సందర్భాల్లో అదనంగా మరో 30 మందిని తీసుకొని పనిచేయించే వారని చెప్పారు. వైసిపి అధికారంలోకి వచ్చాక 30 మందికి పైగా పారిశుధ్య కార్మికులను తీసివేశారని, దీంతో ఉన్న కార్మికులపై పని భారం పెరిగిందని తెలిపారు. కార్మికుల సంఖ్యను పెంచి పనిభారం తగ్గించాలని నాటి మంత్రులు, అధికారులను అడిగితే రాజధానిని వేరేచోటకు తరలిస్తున్నారని, అసెంబ్లీ ఇక్కడ ఉండనప్పుడు కార్మికులు ఎందుకని సమాధానం చెప్పేవారని వివరించారు. అసెంబ్లీ సమావేశాలు, ఇతర ముఖ్యమైన సమావేశాలు జరిగేటప్పుడు ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పనులు చేయిస్తున్నారని, అదనంగా డబ్బులు మాత్రం ఇవ్వరని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంఖ్య పెంచి పనిభారం తగ్గించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనం రూ.21 వేలు ఇవ్వాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన అనంతరం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టుతో పాటు రాజధాని గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని ఎన్నో ఏళ్లుగా కోరుతున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు.

విష జ్వరంతో బాలుడు మృతి

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరులో బుధవారం ఒ బాలుడు విష జ్వరంతో మృతి చెందాడు. గ్రామానికి చెందిన గుంటకల గోవిందమ్మ మనవళ్లు (కూతురి కుమారులు) ఇద్దరు దీపావళి సందర్భంగా వచ్చి అమ్మమ్మ వద్దే ఉంటున్నారు. పెద్ద మనవడైన పగడాల అభిరామ్ (7)కు కొద్ది రోజులుగా జ్వరం వస్తుండటంతో గ్రామంలోని ఆర్‌ఎంపి వద్ద చికిత్స చేయిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఇంటిలో పడుకున్న అభిరామ్ తీవ్ర అస్వస్థత గురవటంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతదేహాన్ని బాలుని సొంతూరైన వెల్దుర్తికి తరలించారు.

మృతుడు అభిరామ్ (ఫైల్)

మూణ్ణెల్లుగా జీతాలివ్వలేదు..

- 104 వాహన ఉద్యోగుల ఆవేదన - అంబేద్కర్ విగ్రహానికి వినతితో నిరసన
- నిర్లక్ష్యం కొనసాగితే సమ్మెకూ వెనకాడబోమని హెచ్చరిక
- యూనియన్ పల్నాడు జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్రామీణ పేదలకు సేవలను అందిస్తున్న 104 వాహన ఉద్యోగుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని ఏపీ 104 ఎం.ఎం.యు ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు డి.కోటిరెడ్డి విమర్శించారు. ఈ మేరకు బుధవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 ఏళ్ల నుండి ప్రజలకు విశేష సేవలందిస్తున్న తమకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 3 నెలలు జీతాలు బకాయి పెట్టిందన్నారు. జిఒ 7ను అరబిందో యాజమాన్యం అమలు చేయడం లేదని, ఎరియర్స్, ఇంక్రిమెంట్లు ఇవ్వడం లేదని చెప్పారు. 104 వాహనాలను ప్రభుత్వమే నిర్వహించాలని, ప్రతి ఉద్యోగికి పిఎఫ్, ఇఎస్ఐను యాజమాన్యం వాటా యాజమాన్యం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కోవిడ్ సమయంలో, ప్రకృతి వైపరీత్యాల వాటిల్లినపుడు అనేక ఎమర్జెన్సీ సమయాల్లో అలుపెరగక పని చేశామని, అయినా తమను చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. గతంలో మేము జీవోలు 3, 151 ప్రకారం ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తుండగా గత వైసిపి ప్రభుత్వం 2020 జులై 1 నుండి అరబిందో ఫార్మా పౌండేషన్‌కు బదిలీ చేసి ఆప్కాస్ చేరుస్తామని హామీ ఇచ్చి అనంతరం విస్మరించిందన్నారు. ప్రస్తుతం వేతనాలందక అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపారు. 104 సర్వీసులను ప్రభుత్వం గతంలో మాదిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా నిర్వహించాలని, అరబిందో యాజమాన్యం బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

2లో

సమస్యల పరిష్కారం కోసం నేడు సిపిఎం ధర్నాలు

వార్తలు లోపలి పేజీల్లో

250 లీటర్ల నాటు సారా స్వాధీనం

ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి- వెల్దుర్తి

మండల పరిధిలోని గుండ్లపాడులో నాటుసారా తయారీ చేసి అమ్ముతున్నట్లు అందిన సమాచారం మేరకు దాడి చేసి సారాతోపాటు ఇద్దర్ని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సమందరవలి బుధవారం తెలిపారు. గుండ్లపాడుకు చెందిన ఉప్పుతోళ్ల చిన్నకొండలు ఉప్పుతోళ్ల మస్సయ్య 10 రోజుల క్రితం ఎర్రబోడు అటవీ ప్రాంతంలో 250 లీటర్ల నాటు సారా తయారు చేసుకుని ఇంటి తీసుకొచ్చారన్నారు. ఈ సరుకును అమ్మకానికి సిద్ధం చేస్తుండగా బుధవారం తెల్లవారుజామున 5 గంటలకు స్వాధీనం చేసుకున్నామని, దీని విలువ రూ.77,400 ఉంటుందని ఎస్ఐ తెలిపారు.

పట్టభద్ర ఓట్లను పారదర్శకంగా పరిశీలించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఎమ్మెల్సీ ఓటర్ క్లెయిమ్‌లను బిఎల్‌ఒలు పారదర్శకంగా పరిశీలించాలని, క్లెయిమ్స్‌ని గురువారం సాయంత్రానికి పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు.బుధవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గ బిఎల్‌ఒలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటర్ క్లెయిమ్‌లను బిఎల్‌ఒలు అర్జీదారు ఇంటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తులను సచివాలయంలో ఉండి రిమార్క్స్ నమోదు చేయకూడదన్నారు. సర్టిఫికెట్ పెండింగ్ ఉంటే శుక్రవారం సాయంత్రానికి పూర్తి చేయాలన్నారు. అలాగే ఓటర్ అర్జీలో గెజిటెడ్ సంతకాలు పరిశీలించాలని, ఎక్కువ మంది దరఖాస్తుల్లో ఒకే సంతకాలుంటే సదరు అధికారిని సంప్రదించాలన్నారు. సంతకాలు ఫోర్జరీ అని గుర్తిస్తే వెంటనే సదరు దరఖాస్తుని తిరస్కరించాలని చెప్పారు. దరఖాస్తుల ఆమోదంలో నిర్లక్ష్యంగా ఉంటే బిఎల్‌ఓ, సూపర్వైజర్ అధికారిపై చర్యలు తీసుకుంటామన్నారు. డోర్ నెంబర్ల అంశంలో పట్టణ ప్రణాళిక విభాగంతో సమన్వయం చేసుకోవాలన్నారు. బిఎల్‌ఓ సూపర్వైజరి అధికారులు ప్రతి బిఎల్‌ఓ పరిధిలో 20 శాతం క్లెయిమ్స్‌ను నేరుగా పరిశీలించి, రిమార్కులు నమోదు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, సిటీప్లానర్ రాంబాబు, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ పద్మనాభరావు, సూపర్వైజర్లు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

బిఎల్‌ఓ సస్పెన్షన్

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా, భాధ్యతగా ఉండాలని, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ శ్రీనివాసులు హెచ్చరించారు. జిఎంసి పరిధిలోని 136వ వార్డు సచివాలయ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్యదర్శి ఫణిదం నాగరాజ కుమారికి పశ్చిమ నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్ నంబర్ 73 కేటాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను తీసుకోనందున ఆమెను విధుల నుండి సస్పెండ్ చేశామని తెలిపారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - చేబ్రోలు

కొత్తరెడ్డిపాలెం ఆర్కే చికెన్ షాపులో బెల్ట్ షాపును నిర్వహిస్తున్నారనే సమాచారంతో ప్రత్తిపాడు ఎక్సైజ్ శాఖ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రవీందర్ బుధవారం తనిఖీ చేశారు. మెయిన్ రోడ్ కావడం, నిత్యం ప్రజల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారని, మంగళవారం స్థానిక మహిళలు, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెసిన విషయం తెలిసిందే. అయితే తనిఖీ సమయంలో మద్యం దొరకలేదని, స్థానికులు ఎస్ఐ తెలిపారు. జనావాసాల మధ్యలో మద్యం అమ్మకాలు జరిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఎప్పుడేం జరుగుతుందో?

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఏ నిమిషానికి ఏమీ జరుగునో.. అనే విధంగా స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ దుస్థితి ఉంది. పట్టణంలోనే అతిపురాతనమైనదీ భవనం. 1927లో దంతేల లాజుతో నిర్మించిన శ్లాబ్ కావడంతో ఇప్పటికే బలహీన పడింది. దంతేలు కొద్దికొద్దిగా కిందకు జారుతున్నాయి. మట్టి గోడల పగుళ్లు వచ్చాయి. వానలొచ్చినప్పుడు పగుళ్లలోకి నీరు చేరి దంతేలు ఊడి పడతాయేమోనని కార్యాలయ సిబ్బందితోపాటు డాక్యుమెంట్ రైటర్లు, రిజిస్ట్రేషన్‌కు వచ్చేవారు హడలెత్తిపోతున్నారు.

సూపర్-6 అమలులో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి- మాచర్ల

ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాదరావు అన్నారు. స్థానిక కొమెర వీరాస్వామి భవన్‌లో బుధవారం జరిగిన మాచర్ల ఏరియా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ వాగ్దానాలతో గద్దెనెక్కిన సిఎం చంద్రబాబు వాటి అమలును విస్మరించారని, తల్లికి వందనం, ఆడబిడ్డలకు నెలకు రూ.1500 భృతిని వెంటనే అమలు చేయాలని కోరారు. విద్యుత్ బిల్లుల భారాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ టిడ్కో ఇళ్లలో మౌలిక వసతులు కల్పించి వెంటనే లబ్ధిదారులకు అందజేయాలన్నారు. రబీ సీజన్ కైనా రైతులకు పెట్టుబడి సాయం రు.20 వేలు ఇవ్వాలని కోరారు. రూ.లక్ష లోపు వడ్డీ లేని రుణాన్ని కల్పించి, 3 లక్షల లోపు పావలా వడ్డీకే రైతులకు పంట రుణాలుగా ఇవ్వాలన్నారు. సమావేశంలో ఎం.బాబురావు, షేక్ సైదా, ఖాన్ పాల్గొన్నారు.

తెలుగువారు గర్వించదగ్గ సాహితీ పరిశోధకులు ఆచార్య గంగప్ప

ప్రజాశక్తి-గుంటూరు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు భాష విభాగాధిపతిగా పనిచేసి, వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దటంతో పాటు 25 మంది పిహెచ్‌డిలు, 25 మంది ఎంఫిల్ పట్టాలు పొందేలా ప్రొఫెసర్ గంగప్ప కృషి చేశారని కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఇ.వి నారాయణ అన్నారు. శతాధిక గ్రంథకర్తగా, పరిశోధకుడిగా, మార్గదర్శకుడుగా ప్రఖ్యాతిగాంచిన గంగప్ప రాష్ట్రం గర్వించదగ్గ గొప్ప సాహిత్య కృషీవలుడని కొనియాడారు. బుధవారం స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై ఆచార్య గంగప్ప స్మారక సాహిత్య పురస్కార కమిటీ ఆధ్వర్యంలో 'ఆచార్య గంగప్ప 28వ సాహితీ పురస్కారం 2024' ప్రముఖ సాహితీవేత్త, అనువాద రచయిత డాక్టర్ తుర్లపాటి రాజేశ్వరిదేవికి అందజేసి సత్కరించారు. నగదు పురస్కారం అందజేశారు. సభకు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు అధ్యక్షత వహించగా దేవస్థానం అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రొఫెసర్ జీవి చలం, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ వెన్నిశెట్టి సింగారావు, డాక్టర్ జక్కంపూడి సీతారామారావు, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ పలువురు సాహితివేత్తలు, ఆచార్య గంగప్ప కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

పురస్కారాన్ని అందుకుంటున్న రాజేశ్వరిదేవి

వికాస్ సమ్మిట్‌లో బహుమతులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఏపీ విట్ యూనివర్సిటీ నిర్వహించిన వికాస్ 2024 సమ్మిట్ లో బహుమతులు గెలుపొందారు. వర్సిటీకి చెందిన ఐదుగురు విద్యార్థులు ఇన్నోవేటివ్ సమ్మిట్ లో వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇందులో గ్రెయిన్ కలెక్టింగ్ మిషీన్, వైల్డ్ లైఫ్ రెస్క్యూ అండ్ మానిటరింగ్, జ్యూవెలరీ డిజైన్ అండ్ మానుఫాక్చరింగ్ యూజింగ్ రెసిన్ త్రిడి ప్రింటింగ్, రివర్స్ వెండింగ్ మెషీన్ ఫర్ ప్లాస్టిక్ మేనేజ్మెంట్, చైన్ డ్రాగింగ్ బోట్ విత్ డైనమిక్ ఏరేషన్ ఉన్నాయి. మొదటి, రెండవ, బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతి కూడా లభించింది. ఈ సందర్భంగా బుధవారం వీసీ కె.గంగాధరరావు, రెక్టార్ కె.రత్న షీలామణి, రిజిస్ట్రార్ జి.సింహాచలంలు విద్యార్థులను అభినందించారు.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎన్‌సిసి క్యాడెట్లకు ఎ, బి, సి సర్టిఫికెట్లను వీసీ ప్రదానం చేశారు. 'ఎ' గ్రేడ్ నలుగురు, 'బి' 10మంది, 'సి' గ్రేడ్‌లో ఇద్దరు వీటిని అందుకున్నారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థలో జిల్లా కేంద్ర గ్రంథాలయం, 97 శాఖా గ్రంథాలయాల్లో గురువారం నుండి 20వ తేదీ వరకూ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.సుబ్బరత్నమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. వారం రోజులపాటు గ్రంథాలయాల్లో వివిధ కార్యక్రమాలు చేపడతామన్నారు. మొదటి రోజు వారోత్సవాల ప్రారంభం, బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, మాదకద్రవ్యాలపై అవగాహన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథ్, పాతూరి నాగభూషణం, వెంకట రమణయ్య తదితరులను స్మరించుకోవటం, 17న కవి సమ్మేళనాలు, సెమినార్‌లు, రచయితల సందేశాలు, 18 పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, క్రీడా పోటీలు, 19న మహిళలకు వివిధ పోటీలు, 20న డిజిటల్ గ్రంథాలయాలపై అవగాఆహన, వారోత్సవాల ముగింపు వేడుకలు ఉంటాయన్నారు. ఈ వారోత్సవాల్లో పాల్గొనే ఆసక్తి ఉన్న విద్యార్థులు అరండల్‌పేట 5/3లోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు. ఇతర ప్రాంతాల విద్యార్థులు స్థానిక గ్రంథాలయాల్లో జరిగే వారోత్సవాల్లో పాల్గొనవచ్చున్నారు.

పసి మనసులపై ఫీజుల గాయం

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరు జిల్లాలో అడ్మిషన్లు పొందారు. ఆర్‌టిఇ ప్రకారం ప్రభుత్వం జారీ చేసిన జిఒను హైకోర్టు కొట్టివేయటంతో యాజమాన్యాలు ఫీజుల కోసం తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నాయి. అయితే జిఒ రద్దు తర్వాత అడ్మిషన్లు పొందిన వారికి సంబంధించి నూతన ప్రభుత్వం ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు. జిఒ రద్దయ్యి నెల రోజులు దాటింది. అయినా ప్రభుత్వం నుండి సానుకూల స్పందన లేదు. దీంతో యాజమాన్యాలు తల్లిదండ్రులను ఫీజులు కోసం తీవ్ర స్థాయిలో ఒత్తిడి చేస్తున్నాయి.

గతేడాది ఫీజు కూడా యాజమాన్యాలకు ప్రభుత్వం చెల్లించనందున రెండేళ్ల ఫీజు కలిపి కట్టాల్సిందేనని చెబతున్నారు. దీంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అనేక మంది తాము కట్టగలిగే స్థితిలో లేమని పాఠశాలలకు వెళ్లి మొరపెట్టుకుంటున్నారు. విద్యా సంవత్సరం మధ్యలో ఉండగా ఇప్పుడు ఫీజు కడితేనే పాఠశాలకు రండని, లేదంటే మానేయండని యాజాన్యాలు చెబుతున్నారు. ఫీజులు కట్టలేక తల్లిదండ్రులు ఏమి చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. అడ్మిషన్లు ఇవ్వక ముందే స్పష్టత ఉంటే తమకు నచ్చిన పాఠశాలల్లో చేర్చుకునే వాళ్లమని ఇప్పుడు ఎటూ వెళ్లలేని పరిస్థితిలో ఉన్నామని చెబుతున్నారు. కొన్ని కార్పొరేట్, ప్రైవేటు స్కూల్స్‌లో ప్రైమరీ తరగతులకు కూడా రూ.30 వేలు, రూ.40 వేలు ఫీజు ఉంటుంది. దీంతో అంత మొత్తం కట్టాలని యాజమాన్యాలు తెగేసి చెబుతున్నాయి. ముందు కొంతైనా కట్టాల్సిందేనని, అమ్మఒడి (ప్రస్తుతం తల్లికి వందనం) వచ్చినప్పుడు మిగిలింది కట్టండని చెబుతున్నారు. అంతంత ఫీజులు మేము కట్టలేమని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఫీజులు చెల్లించని పిల్లల పట్ల కొన్ని యాజమాన్యాలు కఠినంగా వ్యహరిస్తున్నాయి. పరీక్షలు రాయనీయకుండా ఉండటం, తోటి విద్యార్థుల ముందు నిల్చోబెట్టి అడగటం, చులకనగా మాట్లాడడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో టిడిపి ప్రభుత్వ హయాంలో బెస్ట్ అవేలబుల్ స్కీమ్ కింద ప్రైవేటు స్కూల్స్‌లో అడ్మిషన్లు ఇచ్చిన విధంగా, ఇప్పుడు కూడా అడ్మిషన్లు పొందిన వారికి ప్రభుత్వం ఫీజు చెల్లించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

మూణ్ణెల్లుగా జీతాలివ్వలేదు..

(మొదటి పేజీ తరువాయి)

వాహనాలకు ఫిట్‌నెస్ ఇన్సూరెన్స్‌లు వెంటనే చేయించాలన్నారు. సమస్యలను పరిష్కరింకుండా ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తే సమ్మెకూ వెనకాడబోమని హెచ్చరించారు.

యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

ఇదిలా ఉండగా యూనియన్ జిల్లా సమావేశం కోటప్పకొండ రోడ్డులోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.ఆంజనేయులు నాయక్, రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఫణికుమార్ మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించి ఉద్యోగులు జీవితాలు మెరుగుపడేలా చూడాలని డిమాండ్ చేశారు. 104 వాహనాలను నిర్వహిస్తున్న సంస్థ అయిన అరబిందో యాజమాన్యం ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తోందని, ప్రభుత్వం స్పందించి తక్షణమే వేతనాలు ఇప్పించాలని కోరారు. అనంతరం యూనియన్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష్య ప్రధాన కార్యదర్శులుగా డి.కోటిరెడ్డి, విజయకుమార్, గౌరవాధ్యక్షులుగా ఎస్.ఆంజనేయునాయక్, కోశాధికారిగా పి.ఎ.కె.జిలాని, వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ సుభాని, ఉపాధ్యక్షులుగా ఝాన్సీ, సభ్యులుగా అరుణ, పవన్ కుమార్‌రెడ్డి, సాంబశివరావు, యేసుదానం, వీరాంజనేయులు, షేక్ బాషా ఎన్నికయ్యారు.

చోరీ కేసుల్లో ఇద్దరు అరెస్టు

12 బైకులు స్వాధీనం

మీడియాతో మాట్లాడుతున్న డిఎస్‌పి, స్వాధీనం చేసుకున్న బైక్‌లు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో బైక్‌లను దొంగిలించిన ఇరువురు వ్యక్తులను పట్టణ పోలీసులు చాక చాకచక్యంగా పట్టుకుని 12 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ హనుమంతరావు తెలిపారు. ఈ మేరకు ఆయన పట్టణ పోలీస్ స్టేషన్లో బుధవారం మీడియాతో వివరాలు తెలిపారు. పిడుగురాళ్ళ మండలం చిన్నఅగ్రహారం గ్రామానికి చెందిన గన్నేబోయిన వీర మణికంఠ, అంగదాల ఏసుబాబులకు పూర్వ నేర చెరిత్ర ఉందన్నారు. వీరు పిడుగురాళ్ళతో పాటు తెలంగాణాలో కూడా పలు దొంగతనాల కేసులో అరెస్టు చేసి జైలుకు కూడా పంపారని తెలిపారు. జైలు నుండి వచ్చి మరల బైక్ దొంగతనాలు చేయటం మొదలు పెట్టారన్నారు. ఈ నేపథ్యంలో ఈ సబ్ డివిజన్ పరిధిలో పట్టణంలో ఏడు బైకులు , రూరల్ పరిధిలో నాలుగు బైకులు , రాజుపాలెంలో ఒక బైకు దొంగతనం చేసినట్లు ఆయన తెలిపారు. మంగళవారం సాయంత్రం అదుపులోకీ తీసుకుని విచారించి బైకులు స్వాధీనం చేసుకున్నా మన్నారు. దొంగిలించిన బైకుల విలువ రూ. 9 లక్షల వరకు ఉంటుంది అన్నారు. బైక్ యజమానులు తమ వాహనాల పట్ల ప్రత్యేక శ్రద్ధ, జాగ్రత్త వహించాలన్నారు. నేరస్తులను పట్టుకోవటంతో పాటు బైక్ లను కూడా వెంటనే రికవరీ చేసిన సిబ్బందిని ఆయన అభినందిస్తూ వారికి రివార్డ్స్ అందేలా కృషి చేస్తామని డిఎస్‌పి తెలిపారు. పట్టుబడిన నిందితులను కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు.

అదృశ్యమైన యువకుడు మృతి

ప్రజాశక్తి - రెంటచింతల

ఇంటి నుంచి వెళ్లిపోయిన వ్యక్తి మృతదేహం మంచికల్లు రిజర్వాయర్లో బుధవారం లభ్యమైనట్లు ఎస్సై సిహెచ్ నాగార్జున తెలిపారు. మండలంలోని రెంటాల గ్రామానికి చెందిన కొత్త అంజి కుమారుడు అఖిల్ ఈనెల 11 తేదీ సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అదే రోజు మంచికల్లులోని బుగ్గవాగు రిజర్వాయర్ ఒడ్డున అతని మొబైల్, పాదరక్షలు లభ్యమయ్యాయి. మత్స్య కారులతో గాలింపు చర్యలు చేపట్టారు. రిజార్వాయర్లో అఖిల్ మృతదేహం లభ్యం అయినట్లు ఎస్సై తెలిపారు. అవివాహితుడైన అఖిల్ ఏ విధంగా మృతి చెందాడనే దానిపై విచారణ చేస్తున్నా మన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఆత్మరక్షణకు కరాటే వంటి విద్యలు అవసరం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

మహిళలు, బాలికల ఆత్మరక్షణకు కరాటే, తైక్వాండో, కిక్ బాక్సింగ్ వంటి మార్షల్ ఆర్ట్స్ విద్యలు అవసరమని కేఎల్ యూనివర్సిటీ 22 ఆంధ్రా బెటాలియన్ లెఫ్టనెంట్ వి.మౌనిక విద్యార్థినులకు సూచించారు. బుధవారం తాడేపల్లి మండలంలోని చిర్రావూరు జిల్లా ఉన్నత పాఠశాలలో యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ మరియు ఎన్ సీసీ విభాగాల ఆధ్వర్యంలో మహిళల భద్రతలో భాగంగా విద్యార్థినులకు ఆత్మ రక్షణలో మెళుకువలు నేర్పించినట్లు ఆమె పేర్కొన్నారు. తమ వర్శిటీలో మార్షల్ ఆర్ట్స్ కోర్సు లను విద్యార్థులకు నేర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.సురేష్ సమన్వయకర్తగా వ్యవహ రించారు.

బాలల దినోత్సవం సందర్బంగా పోటీలు

కేఎల్ యూనివర్సిటీ స్మార్ట్ విలేజ్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో వడ్డేశ్వరంలోని వర్శిటీ ప్రాంగణంలో బాలల దినోత్సవం సందర్భంగా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడు, మంగళగిరి మండలంలోని నూతక్కి, తాడేపల్లి మండలంలోని చిర్రావూరులలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని 6, 7, 8, 9 తరగతుల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థుల ప్రావీణ్యాన్ని తెలుసుకోవడం కోసం మొదట రౌండ్ నిర్వహించి, ప్రథమ, ద్వితీయ స్థానాలకు ఎంపిక చేసి, మూడు పాఠశాలల నుంచి రెండవ రౌండ్ కు చేరుకున్న వారిని వడ్డేశ్వరంలోని కెఎల్ యూనివర్సిటీలో వారికి రెండవ రౌండ్ జనరల్ నాలెడ్జి, రీజనింగ్ వంటి అంశాలపైన పోటీలు నిర్వహించారు. నూతక్కి పాఠశాలకు చెందిన శశాంక్, సుశాంక్, ధన్యశ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. విజేతలకు స్మార్ట్ విలేజ్ రెవల్యూషన్ సీఈఓ, సాక్ డైరెక్టర్ సాయి విజయ్ బహుమతులను అందజేశారు.

పోలీసులపై అసత్య ప్రచారం

సెల్ఫీ వీడియో చేసిన వ్యక్తిని విచారించిన డిఎస్‌పి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ద్విచక్ర వాహనాల చోరీ విషయంలో నరసరావుపేటకు చెందిన మధార్ వలి సెల్ఫీ వీడియో ద్వారా పోలీసులపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవాన్ని డిఎస్‌పి నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. నరసరావుపేట రూరల్ సిఐ పసుపులేటి రామకృష్ణ, కానిస్టేబుల్ బాబు మదార్ వలిని డబ్బులు అడగలేదని చెప్పారు. సెల్ఫీ వీడియో విషయం తన దృష్టికి రావడంతో మధార్ వలిని స్వయంగా విచారణ చేశానట్లు తెలిపారు. మదార్ వలి మాత్రం పొరపాటున భయపడి చెప్పినట్లు ఒప్పుకోవడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహనం కేసులో మదార్ వలి జోక్యం ఉన్న పక్షంలో కేసు నమోదు చేస్తామన్నారు. సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేసి పోలీసుల మీద అవాస్తవాలను ప్రచారం చేయొద్దని డిఎస్‌పి హెచ్చరించారు. ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి పోలీసుల తప్పు ఉందని తేలితే చర్యలు తీసుకుంటామని డీఎస్పీ నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - దుగ్గిరాల : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నుండి స్థానిక గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు గ్రంథాల ఇంచార్జ్ బి లక్ష్మి తెలిపారు. విద్యార్థులకు పోటీలు, పుస్తక పఠన ప్రాముఖ్యం తెలిపే కార్యక్ర మాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి, తెనాలి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 628/2023

బిట్వీన్ :
కాట్రగడ్డ సాంబశివరావు ... వాది
వర్సెస్
కంపరాజు కొండమరాజు అండ్ 4 అదర్స్
.... ప్రతివాదులు

ప్రతివాది : కంపరాజు లక్ష్మి, భర్త : చిన నరసరాజు, వయస్సు 55 సం॥లు, హిందువు, గృహిణి, నివాసం : డోర్ నెం. 6-118, కఠెవరం గ్రామం, తెనాలి మండలం, గుంటూరుజిల్లా.

ప్రతివాది : ఆస్తానం పరమేశ్వరి, భర్త: తెలియదు, వయస్సు 38 సం॥లు, హిందువు, గృహిణి, నివాసం: డోర్ నెం. 6-118, కఠెవరం గ్రామం, తెనాలి మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు దావాలో 3 మరియు 4 ప్రతివాదులయిన మీకు శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం అనేక పర్యాయములు శ్రీ కోర్టుద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా ఈ దావా సమన్లు ఇవ్వడమైనది. సదరు దావా సమన్లు ప్రకారం ది. 27-11-2024 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేక మీ తరపు న్యాయవాది గారి ద్వారా గానీ కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల పై నెంబరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 27-11-2024

మందలపు వేణుగోపాలరావు,
వాది తరపు న్యాయవాది, తెనాలి.
సెల్ : 98482 51024,

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి, తెనాలి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 1453/2023
ఇన్ ఓ.యస్. నెం. 628/2023

బిట్వీన్ :
కాట్రగడ్డ సాంబశివరావు ... పిటీషనర్ / వాది
వర్సెస్
కంపరాజు కొండమరాజు అండ్ 4 అదర్స్
.... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

3వ రెస్పాండెంట్ : కంపరాజు లక్ష్మి, భర్త : చిన నరసరాజు, వయస్సు 55 సం॥లు, హిందువు, గృహిణి, నివాసం : డోర్ నెం. 6-118, కఠెవరం గ్రామం, తెనాలి మండలం, గుంటూరుజిల్లా.

4వ రెస్పాండెంట్ : ఆస్తానం పరమేశ్వరి, భర్త: తెలియదు, వయస్సు 38 సం॥లు, హిందువు, గృహిణి, నివాసం: డోర్ నెం. 6-118, కఠెవరం గ్రామం, తెనాలి మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు దావాలోని ఐ.ఎ. నెం. 1453/2023 ఇంజక్షన్ పిటీషనులో 3 మరియు 4 రెస్పాండెంట్లు అయిన మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టుద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా ఈ నోటీసులు ఇవ్వడమైనది. సదరు నోటీసులు ప్రకారం ది. 27-11-2024 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేక మీ తరపు న్యాయవాది గారి ద్వారా గానీ కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల పై నెంబరు దావాలోని ఐ.ఎ. నెం.1453/2023ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 27-11-2024

మందలపు వేణుగోపాలరావు,
వాది తరపు న్యాయవాది, తెనాలి.
సెల్ : 98482 51024,

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION), TENALI
I.P. NO. 70/2022

Between :
Nagidi padma .... Petitioner
Vs
Naga Malleswari and 24 others
.... Respondents

To,
R6 : Thullimilli Suryavathi, W/o Sankara Rao, Akkalavari street, Chinaravuru, Tenali Town.

పై నెంబరు ఐ.పి.లో మీకు శ్రీ కోర్టువారి ఆర్డర్ ప్రకారం కోర్టు ద్వారాను పోస్టల్ ద్వారాను నోటీసులు పంపినను కావాలని తీసుకొనక avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టువారి ఆర్డర్ ప్రకారం సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా పేపరులో నోటీసు ఆర్డరు చేసి యున్నందున వాయిదా 26-11-2024నకు వేసి యున్నారు. సదరు తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరుగానీ, మీ ప్లీడరు వారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ తీర్మానించబడును.

వాయిదా : 26-11-2024

తెనాలి
తేది :

ఇట్లు
Shaik Firoj Basha,
Peta Prathyusha,
Advocates, Tenali.
Cell : 92930 52501.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ :: వినుకొండ
OS.No. 246/2019 IN EP 10/2023

Between
అమరా వెంకట శివశంకర్ ....DHR
And
1. శ్రీ రఘురామ ఫెర్టిలైజర్స్ మేనేజింగ్ పార్ట్నర్ గుడిపాటి వెంకట రఘురామయ్య
2. గుడిపాటి వెంకట రఘురామయ్య. R/o. మార్కాపురం రోడ్డు, వినుకొండ. ...JDR

నోటీస్

పై నెంబర్ EP లో శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తెలియ జేయునది మీ ఇరువురికి (JDR'S) లకు గతంలో పై EP లో ఆర్డర్ 21 రూల్ 66 CPC ప్రకారము నోటీసులు కోర్టు ద్వారా ఎన్నిసార్లు పంపినను మీరు తీసుకొని ఉండలేదు కావున శ్రీ కోర్టు వారి ఆదేశానుసారం మీరు ది.09/12/2024 న పై కోర్టు నందు ఉదయం 10:30 కు స్వయంగా గాని ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై సమాధానము తెలియపరచుకొనవలెను లేని యెడల మీకు సంబంధించిన ఈ క్రింది షెడ్యూల్ ఆస్తి పై మీ పరోక్షమున తదుపరి చర్య శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేయగలరు

షెడ్యూల్

పల్నాడు జిల్లా, వినుకొండ మున్సిపాలిటీ, S.No. 383 మరియు డోర్ నెంబర్ 31- 980, 31-383 గల RCC బిల్డింగ్ 139.3 చ.లు కు హద్దులు:-
తూర్పు:- మున్సిపాలిటీ రోడ్డు
పడమర :- మార్కాపురం రోడ్డు
దక్షిణం :- దేసు కాశీ విశ్వనాథం షాపు
ఉత్తరం :- డి మల్లికార్జునరావు షాపు.
మార్కెట్ విలువ రూపాయల 20 లక్షలు
వాయిదా తేదీ : 09/12/2024
వినుకొండ
11/11/2024

డిహెచ్ఆర్ తరపు న్యాయవాది
కె.భానుతేజ, అడ్వకేటు,
Advocate & Notary Govt. of A.P
Kothapet, VINUKONDA.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 357/ 2019

Between:
State Bank Of India, RACPC, Guntur,
Rep.by it's Manager-Recovery ....Plaintiff
And
Pamidala Sanjay& Others..... Defendants

To.
D-1: Pamidala Sanjay, S/o.Ratna Babu,
D-2: Pamidala Ratna Babu, S/o. Tirupathaiah,
Both are R/o. Flat No.100, Vijaya Homes, 1/1 Line, S.V.N.Colony, Guntur.

పై నెంబరు దావాలో 1& 2వ ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:06-12-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:06-12-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 538/ 2022

Between:
State Bank Of India, SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Nune Kishore Babu. ..... Defendant

To.
Nune Kishore Babu, S/o. Robert,
#7-6-697, 2nd Line, Sanjeevaiah Nagar,
Arundelpet, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:10-12-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:10-12-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

చిలకలూరిపేట పురపాలక సంఘం

Roc.No. 370/Works/2022/E1 **Date:13.11.2024**

E-Procurement Notice

I 1.Number of Works: 7 (Recall) **2. Estimate Contract Value: 22,84,502/-**

Name of Work: - Repair of pot holes, Supply of bore well spare parts and hand gloves cloth masks, radium aprons, repairs to motors, tractor, Providing CC drain and Laying of pipe line at various places in Chilakaluripet Municipality

4. Bid Document Download Start Date: 13.11.2024 11.00 PM
5. Bid Document Download End Date: 16.11.2024 4.00 PM
6. Bid Submission closing date: 16.11.2024 4.30 PM
7. Name and address of the office: Sri.P.Srihari Babu, Commissioner, Chilakaluripet Municipality

Phone: 08647-253994, 9849906585
For other details Visit: **https://tender.apeprocurement.gov.in**

స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ చిలకలూరిపేట

Commissioner
Chilakaluripet Municipality

డాక్యుమెంట్లు పోయినవి

పల్నాడుజిల్లా, అమరావతి మండలం, మండెపూడి గ్రామ నివాసి అయిన జొన్నకూటి కృపానందం, తండ్రి : ప్రకాశంకు చెందిన పాటిబండ్ల గ్రామములో సర్వే నెంబరు 156-3ఎ గల మరియు డాక్యుమెంటు నెంబరు 938/1998 గల ఒరిజినల్ డాక్యుమెంట్లు 01-11-2024న మండెపూడి నుండి అమరావతి వెళు ండగా ద్విచక్ర వాహనం నుండి పోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్సునకు తెలియజేయగలరు.

ఇట్లు
జొన్నకూటి మంగమ్మ,
మండెపూడి,
సెల్ నెం. 9676780061

మహారాజశ్రీ తెనాలి అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
HMOP No.112/ 2024

బిట్వీన్:
చింపిరి లక్ష్మి w/o యుగంధర్, డోర్ నెం. 3-315, ప్రగడ కోటయ్య నగర్, తెనాలి మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 522 202 ..... పిటిషనర్
మరియు
చింపిరి యుగంధర్ s/o కోటేశ్వరరావు, డోర్ నెం. 2-88/4, ప్రగడ కోటయ్య నగర్, తెనాలి మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 522 202
.... రెస్పాండెంట్

పై నెంబరు పిటీషన్ నందు పైన తెలిపిన రెస్పాండెంట్‌కి పిటిషన్ సమన్లు అందజేయు నిమిత్తం తేది. 28-11-2024న తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిసిన రెస్పాండెంట్ వాయిదా రోజు ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల వారి పరోక్షమందు సదరు పై పిటీషన్ తీర్మానము కాబడునని ఇందుమూలముగా తెలియచేయటమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 28.11.2024

ఇట్లు
ఎ.పరాంకుశం,
పిటిషనర్ తరుపు అడ్వకేట్,
తెనాలి-522 201,
సెల్: 92973 59222.

అంబేద్కర్ విగ్రహానికి 104 ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

104 ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉద్యోగుల సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుభాని, నాయకులు ఏడుకొండలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించి జీవో 7 ప్రకారం సక్రమంగా వేతనాలు చెల్లించాలని, 104 సర్వీస్‌లను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని, అరబిందో యాజమాన్యం సిబ్బందికి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ యాజమాన్య వాటా యాజమాన్యమే చెల్లించాలని, 104 వాహనాలకు ఫిట్నెస్ ఇన్సూరెన్స్ వెంటనే చేయించాలని కారారు.

పల్నాటి వీరారాధన ఉత్సవ ఏర్పాట్లు ప్రారంభం

ప్రజాశక్తి - కారంపూడి

పల్నాటి వీరారాధన ఉత్సవాలు 30వ తేదీ నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో స్థానిక వీర్లగుడి ప్రాంగణంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సర్పంచ్ సరస్వతిభాయి బాలునాయక్ ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. కంప చెట్లను తొలగించడంతోపాటు సందర్శకులకు అవసరమైన అన్ని వసతులు సమకూర్చేందుకు ఏర్పాట్లు ప్రారంభించారు. టిడిపి సీనియర్ నాయకులు పంగులూరి అంజయ్య మాట్లాడుతూ సందర్శకులకు మరుగుదొడ్లు, స్నానఘట్టలు తాగునీరు అందించేందుకు ప్రణాళికను రూపొందించమని చెప్పారు. పనులను ఉత్సవాల నాటికి పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పి.రాఘవ, టి.మస్తాన్ జానీ, కె.బాలకృష్ణ, పల్నాటి విరచార పిఠాధిపతి తరుణ్ చెన్నకేశవ, నిర్వాహకులు బి.విజయ్ కుమార్, ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు శంకర్, పంచాయతీ కార్యదర్శి కాసిన్య నాయక్ పాల్గొన్నారు.

టెయిల్‌పాండ్‌లో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేత

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని సత్రశాల వద్ద కృష్ణా నదిపై నిర్మితమైన నాగార్జున సాగర్ టైల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో రెండ్రోజుల నుంచి విద్యుత్ ఉత్పత్తిని నిలిపేశారు. ఎగువు నుండి నీరు రాకపోవడంతో పాటు కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు (కెఆర్ఎంబి) ఆదేశాలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ప్రస్తుతం రిజర్వాయర్లో 75.10 మీటర్లు నీరు ఉంది. ఇది 6.80 టీఎంసీలకు సమానం. తరచుగా విద్యుత్ ఉత్పత్తిని చేస్తే కృష్ణ డెల్టా పరిధిలో సాగవుతున్న పొలాలకు ఇబ్బంది అనే భావంతో కెఆర్ఎంబి అధికారులు విద్యుత్ ఉత్పత్తి నిలిపేత నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

చిలకలూరిపేట

మాచర్ల

ముప్పాళ్ల మండలం

సమస్యలపై నేడు సిపిఎం ధర్నాలు

ప్రజాశక్తి- మాచర్ల

పెరిగిన నిత్యవసర ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రధం చేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్ పిలుపునిచ్చారు. సి.పిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రజా పోరు ప్రచార యాత్ర కార్యక్రమంలో భాగంలో బుధవారం మాచర్లలో సిపిఎం నాయకులు కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలను పెంచబోమని ఎన్నికలప్పుడు చెప్పిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు ట్రూఅప్ చార్జీల పేరుతో భారాలు మోపటం అన్యాయమన్నారు. మహిళలు, చిన్నారులపై దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ప్రభుత్వరంగంలో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీచేయాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించి ప్రజాపంపిణీ వ్యవస్థను బోలపేతం చేయాలని, 18 రకాల నిత్యావసర వస్తువులను చౌకధరలకు దుకాణాల ద్వారా ప్రభుత్వమే అందించాలని కోరారు. కార్యక్రమంలో బి.మహేష్, వై.సురేష్, వెంకటరత్నం, శోభన్‌కుమార్, వెంకట్రావ్ పాల్గొన్నారు.

సత్తెనపల్లి

ప్రజాశక్తి - సత్తెనపల్లి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేపట్టిన ప్రజాపోరు ప్రచార యాత్ర జిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారమూ కొనసాగింది. ఇందులో భాగంగా సత్తెనపల్లి పట్టణంలో శ్రీరామ్ నగర్‌లో సిపిఎం కార్యకర్తలు విస్తృతంగా కరపత్రాల పంపిణీ చేశారు. నాయకులు జె.రాజ్‌కుమార్ మాట్లాడుతూ నిత్యావసరాల ధరలు పెరిగాయని, మరోవైపు ఉపాధి తగ్గి సామాన్యుల కుటుంబాలు గడవడం కష్టంగా ఉందన్నారు. నిత్యావసర సరుకులను రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను, పరిశ్రమలను కాపాడాలని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జి.రజని, ఎం.జ్యోతి, జి.నాగలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక కళామందిర్ సెంటర్లో భవన నిర్మాణ కార్మికులు, చేతివృత్తిదారులు, చిరు వ్యాపారులు, ఆటో, రిక్షా కార్మికులు, ఇతర ప్రజలకు కరపత్రాలను సిపిఎం శ్రేణులు పంపిణీ చేశాయి. ఆ పార్టీ పట్టణ కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు లేకుండా ప్రభుత్వాలు చేస్తున్నాయని అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉచిత ఇసుక విధానం వెంటనే అమలు చేయాలన్నారు. పంటలకు మద్దతు ధరలు ఇవ్వాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, విద్యుత భారాలను ఉపసంహరించుకోవాలని కోరారు. ఎన్నికల వాగ్దానాలను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, రైతులకు పెట్టుబడి సాయం, తల్లికి వందన నిధులు జమ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జమిలీ ఎన్నికల ద్వారా రాజ్యాంగ స్ఫూర్తి, రాష్ట్రాల హక్కులపై దాడులకు పూనుకుందని, ఈ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ అంశాలపై గురువారం ఉదయం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాకు ప్రజలు తరలిరావాలని కోరారు. అనంతరం మండలంలోని పురుషోత్తమపట్నం, రాజాపేట, పోతవరం, యడవల్లి కట్టుబడివారిపాలెం, గంగన్నపాలెం, కోమటినేనివారిపాలెం, కావూరు, లింగంగుంట్ల, కోండ్రుపాడు, వైఎస్సార్ కాలనీ, దండమూడి, మానుకొండవారిపాలెం, మద్దినగర్ తదితర ప్రాంతాల్లో ప్రచారం కొనసాగింది. ఎస్.బాబు, ఎస్.లూథర్, బి.కోటానాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని లంకెలకూరపాడులో కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎ.సుందరయ్య, జానీబాష, నరసింహారావు, సుధాకర్, రవి పాల్గొన్నారు.

అంతర్ కళాశాలల మహిళా కబడ్డీ విజేత కృష్ణవేణి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలోని అంతర కళాశాలల మహిళా కబడ్డీ పోటీల్లో నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కళాశాల విజేతగా నిలిచింది. ద్వితీయ స్థానంలో యూనివర్సిటీ వ్యాయామ విద్య కళాశాల (ఎఎన్‌యు) నిలిచింది. నరసరావుపేట పట్టణంలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం నుండి జరుగుతున్న పోటీలు బుధవారం ముగిశాయి. విజేతలకు బహుమతి ప్రదానోత్సవంలో కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోటీల్లో విజేతలతోపాటు ప్రత్యేక నైపుణ్యం కనబర్చినవారిని అభినందించారు. కార్యక్రమంలో కృష్ణవేణి డిగ్రీ కళాశాల డైరెక్టర్ కె.నాసరయ్య, సిబ్బంది ఎంఆర్‌కె.సతీష్‌బాబు, మహమ్మద్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పీడీ ఈదర ఆదిబాబు, అబ్జర్వర్ డాక్టర్ డి.సూర్యనారాయణ, డాక్టర్ చుండు వెంకట్రావు, డాక్టర్ కె.అరుణ సుజాత, ఎం.తిరపతిరావు పాల్గొన్నారు.

కేన్సర్ బాధితులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే

పల్నాడు జిల్లాలో శుక్రవారం నుండి ఎన్సీడీసీడీ 3.0 ప్రారంభం : డిఎంహెచ్ఒ డాక్టర్ బి.రవి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నూతన హెల్త్ స్కీమ్ నేటి నుండి ప్రారంభమవుతుందని జిల్లా వైద్యాధికారి రవి తెలిపారు. బుధవారం జిల్లా వైద్య కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్సీడీసీడీ సర్వే 2.0 నిర్వహించామని, శుక్రవారం నుండి ఎన్సీడీసీడీ 3.0 సర్వే ప్రారంభమవుతుందని చెప్పారు. ప్రజల ఆరోగ్య పరిస్థితులపై ఆరోగ్య సిబ్బంది స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించి తగు సూచనలు చేయడం, కేన్సర్ బాధితులను గుర్తించడం ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశమన్నారు. క్యాన్సర్ మూడు రకాలు ఉంటుందన్నారు. నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ అని తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని, ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి ఆ ఇంటిలో ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిశీలించి పలు సూచనలు చేస్తారని చెప్పారు. 18 ఏళ్ల పైబడిన వారికి రక్త పరీక్షలు, బీపీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కేన్సర్ లక్షణాలను ప్రాథమిక దశలో గుర్తిస్తే చికిత్స సులభతరం అవుతుందన్నారు. మెడికల్ ఆఫీసర్, సిబ్బంది ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ అనుమానితులను సంబంధిత ఆసుపత్రులలో చికిత్సకు సిఫార్సు చేస్తామని తెలిపారు. హెల్త్ స్క్రీనింగ్ ద్వారా రాష్ట్రంలో ఎంతమంది షుగర్, బిపి వ్యాధిగ్రస్తులు ఉన్నారో గుర్తించి భవిష్యత్తులో వాటికి సంబంధించిన స్కీములు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పిల్లల ఆరోగ్య స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభం కానుందని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ విజయవాడలో ప్రారంభిస్తారని, పలనాడు జిల్లాలో కలెక్టరు, ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభిస్తారని వివరించారు. ఐదేళ్లలోపు పిల్లలకు అంగన్వాడి సెంటర్లలో, 1-10 తరగతి పిల్లలకు ఆయా స్కూళ్లలో హెల్త్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తారన్నారు. పిల్లల ఎదుగుదల, గ్రహణంమొర్రి మొదలగు రకరకాల వ్యాధులకు స్క్రీనింగ్ నిర్వహించి ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందజేస్తారని తెలిపారు. ఇటువంటి లక్షణాలు కలిగిన పిల్లలకు జిల్లా పరిధిలో గల డైట్ సెంటర్లో చికిత్స అందిస్తారని తెలిపారు.

నేడు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ గురువారం నిర్వహిస్తున్న ప్రజా పోరును జయప్రదం చేయాలని, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఎం టి ఎం సి పరిధిలోని కుంచనపల్లి మదర్ తెరిసా కాలనీలో సిపిఎం శ్రేణులు కరపత్రాలు పంపిణీ చేస్తూ, విస్తత ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారం చేపట్టిన తర్వాత ప్రజలపై మరింత భారాన్ని వేసేందుకు పూనుకుందని ఆయన అన్నారు. స్థానికంగా గ్రామాలలో భూమిలేని నిరుపేదల కు మూడు సెంట్లు ఇళ్ల స్థలాలను పేదలకు ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన తాడేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం ఉదయం 10 గంటలకు జరుగు ధర్నా కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు అమ్మిశెట్టి రంగారావు, జల ప్రకాష్, బిరుదు గడ్డ మోషే పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బడి ముబ్బడిగా పెంచిన నిత్యవసర సరుకులు ధరలను తగ్గించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ప్రకాష్ నగర్ సెంటర్, ఎన్టీఆర్ కాలనీ, ముత్యాల నగర్ డాక్టర్ ప్రాంతాల్లో సిపిఎం ప్రజా పోరు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రకాష్ నగర్ లో జరిగిన కార్యక్రమంలో బి నవనీతం, శాస్త్రి, దుర్గారావు, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ కట్ట ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు దొంతి రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, వై బర్నబాస్, మేరీ, రామకృష్ణ పాల్గొన్నారు. సుందరయ్యనగర్‌లో ప్రచారకార్యక్రమంలో సిపిఎం నాయకులు కొట్టే కరుణాకర్ సిహెచ్ భుజంగరావు, చంద్ర శేఖర్, ఎం ప్రభాకర్, ఈ శివ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాపోరు ప్రచార యాత్ర

మంగళగిరిలో

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఇల్లు వేసుకొని నివసిస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య అన్నారు. మంగళగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్నంలోని నాలుగో వార్డ్ లోని గండాల య్యాపేటలో బుధవారం ప్రజా పోరు యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో పేద ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విఫలమయ్యాయని విమర్శించారు. పట్నంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగు పారుదలు లేక ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, జే వి రాఘవులు, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, పట్టణ నాయకులు జే బ్రాహ్మిని, ఎస్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు: గుంటూరు రూరల్, జొన్నల గడ్డ గ్రామంలో ప్రజాపోరులో ప్రచార యాత్రలో భాగంగా సిపియం నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కంచుమాటి అజయ్, గ్రామ పార్టీ కార్యదర్శి ఇమ్మడి రామారావు, ఇమ్మడి నాగేశ్వరరావు, జొన్నల కోటిరెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వరరావు, వంశీ, ఐ.సాంబిశివరావు, ఐ.చిన్న సాంబశివరావు ల దృష్టికి గ్రామంలో కొన్ని సమస్యలను తీసుకొచ్చారు. రెవెన్యూ సమస్యలు, ఆన్‌లైన్ భూమి సమస్యలు, డ్రైనేజీ సమస్యలు, ఎర్రవాగువల్ల ముంపునకు గురవుతున్న పంటలను కాపాడాలని కోరారు.

ప్రజాశక్తి - తాడికొండ: ప్రజాపోరు ప్రచారోద్యమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం మండల కమిటీ నాయకులు చింతల భాస్కరరావు అన్నారు. బుధవారం మండలంలోని మోతడక గ్రామంలో ఈ మేరకు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాణావత్ భద్రయ్య, జోజి, వెంకటేశ్వర్లు, పిచి రెడ్డి, రైతులు కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్ : కాకుమాను మండలంలో గురువారంఆటో ప్రచార కార్యక్రమాన్ని పలుగ్రామాలలో కరపత్రాల పంచుతూ ప్రచారం నిర్వహించారు.కాకుమాను మండలంలోని కొమ్మూరు, పెద్దివారిపాలెం, గార్లపాడు, కొండ పాటూరు, కాకుమాను గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడారు. పెదనందిపాడు మండలంలో ఉప్పలపాడు, మిట్ట పాలెం, నాగ బైరువారిపాలెం, పరిటాల వారి పాలెం, పాలపర్రు, అన్నారం, రాజు పాలెం, పెదనందిపాడు, నాగులపాడు, కట్రపాడు, పుసులూరు, గోగులమూడి, రావిపాడు, జి జి పాలెం, ఎబీ పాలెం, వరగాని, అన్నపర్రు, గ్రామాలలో కరపత్రాల పంచుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బి వెంకట స్వామి కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొత్త వెంకటశివరావు, జంపని రామా రావు, ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర పాల్గొన్నారు.

జొన్నలగడ్డలో ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

పెదనందిపాడులో

సమావేశంలో మాట్లాతున్న వై నేతాజి

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగినా పంచాయతీ కార్మికుల పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేదని ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజీ అన్నారు. పి.చరణ్‌తేజ అధ్యక్షతన పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన యూనియన్ సమావేశంలో నేతాజి మాట్లాడుతూ పంచా టయతీ శాఖ మంత్రిగా ఉన్న కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయతీల అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారు తప్ప పంచాయతీ కార్మికుల ఆర్థిక పరిస్థితుల గురించి మాట్లాడక పోవడం బాధాకరం అన్నారు. ఏడేళ్ల క్రితం రూ.6వేల వేతనంతో నియమితులైన గ్రీన్ అంబాసిడర్లకు ఇప్పటికీ అదే వేతనం ఇసున్నారన్నారు. అంతేకాకుండా గత ఏడు నెలల నుంచి జీతాలు ఇవ్వట్లేదని తెలిపారు. ఫిరంగిపురి మండలం, వేములూరుపాడులో నలుగురు మహిళా కార్మికులను విధులనుంచి తొలగించటం దుర్మార్గమైన చర్య అన్నారు. మార్చి 31కి పూర్తి కావాల్సిన టెండర్ ప్రక్రియ ఇప్పటికీ చాలా పంచాయతీల్లో పూర్తి కాలేదని , గత నాలుగేళ్ల నుంచి గ్లౌజులు, చెప్పులు కొబ్బరి, నూనె యూనిఫాం ఇవ్వట్లేదని దీనివలన నిత్యం మురికి కూపంలో పనిచేసే పంచాయతీ కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు ఎన్ వీరయ్య, బి.శ్రీను, ఆర్ అంజమ్మ ,పి.నవరాణి, కే.మేరీ, కే.మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం అందజేశారు.

జేసీ భార్గవ్‌తేజకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సమస్యలను పరిష్కరించకుంటే సమ్మె తప్పదు

ప్రజాశక్తి-గుంటూరు

108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, లేని ఎడల నవంబర్ 25వ తేదీ తర్వాత నిరవధిక సమ్మెకు వెళతామని 108 ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) నాయకులు తెలియజేశారు. ఈమేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాలను యూనియన్ నాయకులు బుధవారం జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ్‌తేజ, డిఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మికి, డిప్యూటీ లేబర్ కమిషనర్ కార్యాలయ సూపర్నెంట్ చిరంజీవికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా 108 యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివశంకర్, బాబులు మాట్లాడుతూ 108 సేవలను నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. అత్యవసర విభాగంలో పనిచేయుచున్న 108 ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు, వాహనాల ఇన్సూరెన్స్ ఇతర సౌకర్యాలు కల్పన కోసం చర్యలు తీసుకోవాలని, 12 గంటల పని కాకుండా ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని తదితర డిమాండ్స్‌తో కూడిన సమ్మె నోటీస్ ఇచ్చామని తెలిపారు. ఆ సమస్యల పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సమ్మె తప్ప మరొక మార్గం లేదని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఆరే రామకష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హసన్ కమల్, నాయకులు యెహోషువ, హసన్, మురళి,హేమంత్, జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమూర్తి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సిపిఎం అభిమాని కృష్ణమూర్తి కన్నుమూత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కృష్ణమూర్తి (ఫైల్ పొటో)

సిపిఎం అభిమాని పటా పంచల కృష్ణ మూర్తి(86) బుధవారం తెనాలిలో కన్ను మూశారు. ఆయన భౌతికకా యానికి సిపిఎం నాయకులు కొల్లిపర బాబుప్రసాద్, ములకా శివసాంబిరెడ్డి, షేక్ హుస్సేన్‌వలి, ఎం వెంకటేశ్వర్లు తదితరులు నివాళులర్పించారు. ముందుగా కృష్ణమూర్తి భౌతికకాయంపై ఎర్రజెండాను కప్పారు. అనంతరం బాబుప్రసాద మాట్లాడారు. కృష్ణమూర్తి ఆర్టీసీలో కండక్టర్‌గా విధులు నిర్వహించి పదోన్నతిపై గుమాస్తాగా పదవీ విరమన చేశాడన్నారు. ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్మిక సంఘం తెనాలి డివిజన్ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేశారన్నారు. కార్మికుల సమస్యలపై నిరంతరం కృషి చేశారన్నారు. పదవీవిరమణ తరువాత కూడా కృష్ణమూర్తి తన సేవలను సిపిఎం ద్వారా కొనసాగించారన్నారు. విశ్రాంత ఉద్యోగులు, కార్మికులు, రైతు సమస్యలపై కృషి చేశారన్నారు.

చంటి బిడ్డలతో ఉద్యమబాట

ప్రజాశక్తి-తాడేపల్లి

తమకు న్యాయంగా రావలసిన నష్టపరిహారం కోసం పిసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు మరింత పట్టుదలగా పోరాటం కొనసాగిస్తున్నారు. బుధవారం చంటి బిడ్డలను వెంటేసుకొని తల్లులు దీక్ష శిబిరానికి వచ్చారు. అక్కడే ఊయల ఏర్పాటుచేసి ఒకపక్క బిడ్డలను ఓదరుస్తూనే, మరోపక్క తమకు న్యాయం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఏఐఎఫ్టియు నాయకులు కే కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికైనా యాజమాన్యం మొండి వైకి రివిడనాడాలని కోరారు. కార్మికులకు రావాల్సిన నష్టపరిహారం వెంటనే చెల్లించి తమ శతశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకుని సమస్య పరిష్కారానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. 17 రోజుకు చేరిన దీక్షలో కార్మిక కుటుంబాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే స్టీవెన్, కే ఆదినారాయణ, ఎం ఆశీర్వాదం, బి అంకయ్య, వై యహెూశోవ, ఇజ్రాయిల్, సాంబయ్య, బి నవనీతం, రమాదేవి, శారద, రమణ, నారమ్మ, ఇమాంబి, ఎం గురవయ్య, అమనుల్లా ఖాన్, సాంబశివరావు పాల్గొన్నారు.

ఎసిసి కార్మికుల దీక్షలు

నశీర్ అహమ్మద్‌కు సాహితీ పురస్కారం ప్రదానం

ప్రజాశక్తి-తాడేపల్లి

అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక కమిటీ ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాము లు తెలుగు విశ్వవిద్యాలయం ప్రకటించిన సాహితీ పురస్కా రాన్ని హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రముఖ చరిత్ర కారులు సయ్యద్ నశీర్ అహమ్మద్ మంగళవారం రాత్రి స్వీకరించారు. తెలుగు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానంద రావు అధ్యక్షతన డాక్టర్ నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగిన పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సయ్యద్ నశీర్ అహమ్మద్ (వచన రచన) రచించిన 'ఆజాద్ హింద్ ఫౌజ్ , ముస్లిం పోరాట యోధులు' గ్రంథంతోపాటు పెండ్యాల కిషన్ శర్మ (పద్య కవిత), శ్రీమతి మెర్సీ మార్గరేట్ (వచన కవితా), వెల్లివెల్లి రాజమౌళి (బాల సాహిత్యం), కొట్టం రామకృష్ణారెడ్డి (కథ/ కథానిక), డాక్టర్ తాళ్లపల్లి యాకమ్మ (నవల) మరో తొమ్మిది గ్రంథాలకు సాహితీ పురస్కారాలను ప్రదానం చేసారు. ఈ సందర్భంగా సయ్యద్ నశీర్ అహమ్మద్ మాట్లాడుతూ ఆసక్తిగల పాఠకులకు ఈ గ్రంథాల పిడిఎఫ్ ఫైళ్ళను కోరితే ఉచితంగా అందజేస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రస్తుత 'ఆజాద్ హింద్ ఫౌజ్ ముస్లిం పోరాట యోధులు" గ్రంథాన్ని తన బాల్యమిత్రులు సుప్రీం కోర్టు విశ్రాంత సెక్రటరీ జనరల్ వేదాంతం సితారామావధాని ప్రోత్సాహం, ఆర్థిక సహకారంతో ప్రచురితం అయ్యిందన్నారు. ఈ గ్రంథాన్ని ఎంపికచేసిన పలు గ్రంథాలయాలకు అందజేశామని నశీర్ అహమ్మద్ తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణా ప్రభుత్వ పూర్వపు సలహాదారు డాక్టర్ కెవి రమణాచారి, ఆచార్య తంగెడ కిషన్ రావు ఆచార్య వై. రెడ్డి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

పని లేక ప్రాణాంతక పని

- రక్షణ పరికరాల్లేకుండానే
- ఏళ్లతరబడి పేరుకున్న పూడిక తీత
- మురుగు పనుల్లో ఇసుక కూలీలు

ప్రజాశక్తి- మాచర్ల

దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యం ఎంత ప్రధానమో, ప్రజా శ్రేయస్సుకు పరిశుభ్రత అంతే ప్రాణప్రదానమని వందేళ్ల క్రితమే జాతిపిత మహాత్మ గాంధీ పిలుపునిచ్చారు. ప్రజలంతా ఆదమరిచి నిద్రపోతున్న వేళ వేకువజామునే లేచి అపరిశుభ్ర పరిసరాల్లోని చెత్తను, కాల్వల్లోని మురుగును, దుర్గంధాన్ని శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికుల కష్టం వెలకట్టలేనిది. పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దటంలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికుల మురికి బతుకుల్లో మాత్రం వెలుగులు రావటంలేదు.

2019 నుంచి 2023 మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో మురుగు కాల్వలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేస్తూ 377 మంది చనిపోయారని పార్లమెంటులో ప్రభుత్వం ప్రకటించింది. అటువంటి పరిస్థితిల్లోనే మాచర్లలోని మురుగు కాల్వల్లో కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలోనూ ఎస్సీ, ఎస్టీ, అట్టడుగు, అణగారిన సామాజిక తరగతుల వారే అధికం. రక్షణ పరికరాలేమీ లుకుండానే మురుగు కాల్వల్లో దిగి, పారలు, చేతులతో మురుగును తీస్తున్నారు.

మురుగు కాల్వలో పూడిక తీస్తున్న కార్మికులు

పట్టణంలోని ప్రధాన మురుగు కాల్వల్లో ఐదేళ్లుగా మురుగు తీయలేదు. దాంతో కాల్వల్లో నుంచి తీవ్ర దుర్గంధం వస్తోంది. ఈ కాల్వల్లో ప్రమాదకర వాయువులు కూడా విడుదల అవుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి పనులు చేస్తున్నారు. కనీసం చేతులకు గ్లౌజు, కాళ్లకు బూట్లు, ప్రత్యేక దుస్తులు ఇవ్వకుండానే కార్మికులతో కాంట్రాక్టర్లు, అధికారులు పనులు చేయిస్తు న్నారు. తరతరాలుగా పారిశుధ్య కార్మికుల మురికి బతుకులను మార్చలేని పాలకులు 'స్వచ్ఛ భారత్' కేకలు వేస్తున్నారు.

పట్టణంలో వారం రోజులుగా 15 మంది రోజువారీ కూలీలతో మున్సిపాల్టీ మురుగు కాల్వల పూడిక తీత పనులు చేయిస్తోంది. వీరు కాల్వల్లో దిగి పలుగు పారలతో పూడికను ఎత్తి పోస్తున్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకూ ప్రతిరోజూ పని చేస్తుండగా మహిళలకు రూ.500, పురుషులకు రూ.700 చొప్పున కూలిస్తున్నారు. అయితే సాధారణంగా తాము ఈ పని చేసేవారం కాదని, లారీల్లో వచ్చిన ఇసుక, కంకర అన్‌లోడింగ్ పనులు చేస్తుంటామని కార్మికులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం ఆ పనులు లేకపోవడంతో కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని, అందుకే ఎంత కష్టంగా ఉన్న ఈ పని చేస్తున్నామని అంటున్నారు. అయితే వీరికి కనీసం రక్షణ పరికరాలైన గ్లౌజులు, బూట్లు, మాస్కులు ఇవ్వాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతోంది.

మాన్యువల్ స్కావెంజర్ల ఉపాధిని నిషేధించడం, వారి పునరావాస బిల్లును 2013లో కేంద్ర ప్రభుత్వం తెచ్చింది. దీని ప్రకారం మాన్యువల్ స్కావెంజర్లను నియమించడం, రక్షణ పరికరాలు లేకుండా మురుగు కాల్వలు, సెప్టిక్ ట్యాంక్‌లను మాన్యువల్‌గా శుభ్రపరచడం బిల్లు నిషేధిస్తుంది. దీనినే కొద్ది మార్పులు చేస్తూ బిజెపి ప్రభుత్వం నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ (నమస్తే)ని జులై 2023లో ప్రారంభించింది. దీన్ని ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చేస్తున్నా నిబంధనల ప్రకారం పారిశుధ్య కార్మికులకు సౌకర్యాలు, పునరావాసం, ప్రత్యామ్నాయ ఉపాధి లభించటం లేదు.

సాతులూరు పాఠశాలలో డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని సాతులూరు జెడ్‌పి పాఠశాలను పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.చంద్రకళ బుధవారం తనిఖీ చేశారు తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. అనంతరం హెచ్‌ఎం, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. వెనబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, చేతి రాత మెరుగుపర్చాని చెప్పారు.

పత్తి పంట అమ్మాలంటే నమోదు చేసుకోండి

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని బలుసుపాడు, 75 త్యాళూరు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి ఐ.శాంతి మాట్లాడుతూ ఖరీఫ్ పంటలైన పత్తి, మిర్చి పైర్లలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని, క్వింటాళ్ రూ.7521 మద్దతు ధరకు కొంటారని చెప్పారు. పంట అమ్ముకోవాలనుకునే రైతులు రైతుసేవ కేంద్రంలోని గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకుల వద్ద నమోదు చేయించుకోవాలని సూచించారు. శనగ విత్తనాలను రైతు సేవా కేంద్రాల ద్వారా 25 శాతం సబ్సిడీ ద్వారా ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు టి.రాహుల్, కె.సుచరిత పాల్గొన్నారు.

ప్రజల్ని పక్కదారి పట్టించేలా జగన్ విమర్శలు : ఎమ్మెల్యే ప్రవీణ్

ప్రజాశక్తి - అమరావతి : అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై గళం విప్పలేని జగన్‌కు రాష్ట్ర బడ్జెట్‌పై మాట్లాడే అర్హత లేదని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు. జగన్ తప్పుడు లెక్కలు చెబుతూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే పెన్షన్ల పెంపు, అన్న క్యాంటీన్ల ఏర్పాటు, ఉచిత ఇసుక పంపిణీ అమలు చేసిందని పేర్కొన్నారు. ఏడాదికి 3 ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేయడంతో పాటు సూపర్-6 పథకాలను అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం బడ్జెట్‌ను రూపొందించిందని తెలిపారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన కోసం ప్రపంచ స్థాయి కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానించేందుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని, వైసిపి పాలనలో కొత్తకంపెనీలు రాకపోగా కమిషన్ల కోసం వైసిపి నాయకులు వేధించడంతో ఉన్న కంపెనీలు వెళ్లిపోయాయని ఆరోపించారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఈపూరు : మండలంలోని ఈపూరు, ఎ.ముప్పాళ్ల శాఖ గ్రంథాలయాల్లో 57వ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నుండి నిర్వహిస్తామని ఇన్‌ఛార్జి గ్రంథాలయాధికారి గంటా శ్రీనివాసరావు, ఎస్.నాగలక్ష్మి బుధవారం తెలిపారు. 20వ తేదీ వరకు జరిగే వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మండలంలోని కంకణాలపల్లికి చెందిన పచ్చ రఘునాథరావు 9వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో సత్తెనపల్లి పట్టణంలోని మాతృశ్రీ మొల్లమాంబ వృద్ధాశ్రమంలో బుధవారం భోజనాలు సమకూర్చారు. జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్, పి.శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ

ప్రజాశక్తి - అమరావతి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) సంస్థ సహకారంతో గ్రామీణ ప్రాంత మహిళలకు టైలరింగ్‌లో ఇచ్చే ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జన చైతన్య సమితి కార్యదర్శి పుల్లూరి సాంబశివరావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. నాట్స్ సహకారం, నెహ్రూ యువ కేంద్ర సౌజన్యంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కుట్టు శిక్షణా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అమరావతి, పెదకూరపాడు, తుళ్లూరు, క్రోసూరు, తాడికొండ పరిసర గ్రామాల మహిళలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. శిక్షణాకాలం 30 రోజులు ఉంటుందని, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలు ఇస్తామని తెలిపారు. వివరాలకు అమరావతిలోని మ్యూజియం సమీపంలో శ్రీనివాస్ సినిమా థియేటర్ దగ్గరఉన్న జన చైతన్య సమితి నైపుణ్యాభివద్ధి శిక్షణా కేంద్రంలో లేదా 8886777767, 9492271417, 9951008337 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నేడు నేషన్ బిల్డర్ అవార్డుల ప్రదానోత్సవం

ప్రజాశక్తి- మాచర్ల

రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల ఆధ్వర్యంలో నేషన్ బిల్డర్ అవార్డ్స్ ప్రధానోత్సవం నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శిలు కొండవీటి కృష్ణకుమారి, నిమ్మగడ్డ సురేఖ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక వైభవ్ రెసిడెన్సీలో గురువారం మధ్యాహ్నం నుండి జరిగే ఈ కార్యక్రమంలో మొదటగా రోటరీ యువజనోత్సవ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత, అనంతరం ఉపధ్యాయులకు నేషన్ బిల్డర్ అవార్డ్స్ ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు. ముఖ్యఅతిథులుగా డీఈవో వి.ఏసుబాబు, ప్రొఫెసర్ సూర్యప్రసాదరావు, కెసిపి యూనిట్ హెడ్‌వి.వెంకటరమణ, రోటరీ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ రామకోటయ్య హాజరవుతారని తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో క్లబ్ కోశాధికారి అన్నపురెడ్డి లక్ష్మీ, అవార్డుల కన్వీనర్ జెవికెఎస్. ప్రసాద్ ఉన్నారు.

బాలల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి - యడ్లపాడు : బాలల హక్కులపై స్థానిక జెడ్‌పి పాఠశాలలో సురేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థులకు 100 ప్లేట్లను అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జి.విజయ భారతి, ఎస్‌ఎంసి చైర్మన్ రహీన, వైస్ చైర్మన్ శివరామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు 15 శాతం అదనంగా ధర

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : మార్కెట్‌లో ధర కంటే 15 శాతం అధికంగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు లభిస్తుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమల కుమారి అన్నారు. నరసరావుపేట పట్టణంలోని ప్రకృతి వ్యవసాయ జిల్లా కార్యాలయంలో బుధవారం రాష్ట్ర స్థాయి శిక్షకుల శిక్షణలో ఆమె మాట్లాడారు. పల్నాడు జిల్లాలో ప్రకృతి వ్యవసాయ విధానంలో 32513 మంది రైతులు 42113 ఎకరాలలో వరి, మిరప, కంది, పలు రకాల కూరగాయలు సాగు చేస్తున్నారన్నారని, వీరంతా సర్టిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించడం ద్వారా రైతులకు పెట్టుబడులు తగ్గి ఆరోగ్యకరమైన దిగుబడులతో పాటు భూమి ఆరోగ్యంగా మెరుగు పడుతుందన్నారు. తద్వారా ప్రజారోగ్యం మెరుగుపడి జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం ప్రేమ్‌రాజు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆటల పోటీలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక జెడ్‌పి పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ఆటల పోటీలు నిర్వహించారు. పిఈటి నాగరాజ ఆధ్వర్యంలో వాలీబాల్, కుప్పగింతలుతో పాటు పలు రకాల ఆటలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. హెచ్‌ఎం కె.వెంకటరమణ, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
గురువారం 14 నవంబర్ 2024

లబ్ధిదారులు డిసెంబర్‌లో గృహప్రవేశం చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ హౌసింగ్ లేఅవుట్స్‌లో డిసెంబర్ చివరి నాటికి పెండింగ్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయటానికి చర్యలు తీసుకుంటున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం గుంటూరులోని లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించిన ఏటుకూరు 5 లేఅవుట్లలో హౌసింగ్ పిడి, అధికారులు, సచివాలయ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత లే అవుట్‌లో కాంట్రాక్టర్ల వారీగా ఇళ్ళ నిర్మాణం ఏమేరకు పూర్తి అయింది, గ్రౌండ్ లెవల్ ఎన్ని ఉన్నాయి, మౌలిక వసతులు, బిల్లుల చెల్లింపు, ఇసుక, సిమెంట్, ఇనుము లభ్యత తదితర అంశాల గురించి అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. డిశంబర్ చివరి నాటికి లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేసేలా ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ప్రతి లే అవుట్ నుండి కాంట్రాక్టర్ ప్రతిరోజూ నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా పనులు చేయాలని, నోడల్ అధికారులు కూడా పర్యవేక్షణ చేయాలన్నారు. లేఅవుట్‌ల వారీగా ఎప్పటికప్పుడు పనుల పురోగతిపై నివేదిక ఇవ్వాలని, ఏ సమస్య ఎదురైనా అధికారులు సమన్వయంతో పరిష్కరించి పనుల వేగవంతంకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్టేజిల వారీగా నిర్మాణ పనులు పూర్తి అయిన వాటికి సంబంధించి బిల్లుల

అధికారులతో మాట్లాడుతున్న నగర కమిషనర్

ఆన్‌లైన్ ఎమినిటి కార్యదర్శులు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో ఎప్పటికప్పుడు చేయాలని, జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు. ఏటుకూరు 5 లేఅవుట్లలో 9700 మంది లబ్ధిదారులు ఉంటే వారిలో షుమారు 4200 ఇళ్లు నిర్మాణం పూర్తి అయ్యాయని, మిగిలిన వాటిలో ఎక్కువ శాతం డిశంబర్ చివరి నాటికి పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్దం చేస్తున్నామన్నారు. పనులు వేగవంతం కావడానికి అవసరమైన ఇసుక, గ్రావెల్, మెటల్ కోసం మైనింగ్ డిపార్ట్మెంట్ రెండ్రోజుల్లో రోజుల్లో తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. అప్రోచ్ రోడ్ల ఏర్పాటు జిఎంసి భాధ్యత అని, ఇప్పటికే లేఅవుట్‌లో నివాసం ఉంటున్న 30 కుటుంబాలకు ప్రతిరోజు ట్యాంకర్ ద్వారా నీటిని అందిస్తామని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, హౌసింగ్ పిడి ప్రసాద్, ఈఈ శంకరరావు, నగరపాలక సంస్థ ఈఈ కోటేశ్వరరావు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు మొండిచేయి

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు లక్షల 94 వేల కోట్ల రూపాయల బడ్జెట్లో చేనేతకు కేవలం రూ. 172 కోట్ల రూపాయలు కేటాయించటం చేనేతను నిర్వీర్యం చేయడానికి తప్ప చేనేత అభివృద్ధికి పనికి వచ్చే బడ్జెట్ కాదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చేనేత సెల్ అధ్యక్షులు రామనాథం పూర్ణచంద్రరావు బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. వ్యవసాయం తరువాత మన దేశంలో అతిపెద్ద ఉపాధిరంగం చేనేత, ఇప్పటికే అనేక సంక్షోభాలు ఎదుర్కొంటున్న పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఎన్నికలకు ముందు మంత్రి నారా లోకేష్ పాదయాత్ర చేసినప్పుడు చేనేత పరిశ్రమ అభివృద్ధికి పాటుపడతామని చెప్పారని, ఇప్పటికైనా చేనేతకు నిధులు కేటాయించేలా లోకేష్ చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎక్సైజ్ స్టేషన్‌లో ఉన్నతాధికారుల తనిఖీ

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి ఎక్సైజ్ స్టేషన్‌లో పోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ తనిఖీలు నిర్వహిం చారు. ఆఫ్ ఎన్ఫోర్స్మెంట రాహుల్ దేవ్ శర్మ బుధవారం మంగళగిరి ప్రోహిబిష్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. క్రైమ్‌కు సంబంధించిన బెల్ట్ షాప్స్, గంజాయి, ఎన్ డి పి ఎల్ మద్యం, ఎ4 షాప్ వైలేషన్ గురించి తగు సూచనలను అధికారులకు ఇచ్చారు. కార్యక్రమంలో డిపి ఈవో వి అరుణ కుమారి, ఏపీ అండ్ ఈ ఎస్ ఈ. మారయ్య బాబు, మంగళగిరి ఎక్సైజ్ సీఐ జి వీరాంజనేయులు పాల్గొన్నారు.

పాఠశాలలో నిర్వహించిన డెమోలో మాట్లాడుతున్న మురళి కృష్ణ

వినియోగదారుల భద్రతపై అవగాహన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

వినియోగదారుల భద్రత విలువలు పెంపొందించేందుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగాకరమని శ్రీ సత్యం నారాయణ ఇండెన్ ఎంటర్ప్రైజెస్ డిస్ట్రిబ్యూటర్ ఎంవి మురళీకృష్ణ అన్నారు. బుధవారం చెంచుపేట కోగంటి శివయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు కె రాజారెడ్డి సభా అధ్యక్షత నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాటాడారు. దేశంలో లక్ష మంది వినియోగదారులకు భద్రత ప్రమాణాలు తెలిసేలా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఐఒసిఎల్ కంపెని డీలర్లు డిజిటల్ వీడియో ద్వారా గ్యాస్ వినియోగం డెమో ప్రదర్శించారు. కార్యక్ర మంలో గుడివాడ ఎఎన్ఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ పావులూరి శ్రీనివాసు, సత్యనారాయణ ఇండేన్ డిస్ట్రి బ్యూటర్ సిబ్బంది, మాధవీ లత, డెలివరీ బాయ్స్ శ్రీను, జయ రావు, ప్రదీప్, మెకా నిక్ ఖాదర్ బాషా పాల్గొన్నారు.

'పోలీసులు - చట్టాలు' పై అవగాహన

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని నులకపేట ఆల్ మదీనా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు బుధవారం తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో పోలీసులు విధి నిర్వహణ, చట్టాలు, నేర నియంత్ర ణ , పోలీస్ తీసుకునే చర్యలపై తాడేపల్లి సిఐ బత్తులకళ్యాణ్ రాజు అవగాహన కల్పించారు. పోలీసులు ప్రజలకు మంచి స్నేహితులని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు ఉద్దేశించి చెప్పారు. మానవులు కూడా కొన్ని హక్కులు ఉంటాయని, వాటిని చట్ట పరిధిలో కాపాడటం పోలీసుల బాధ్యతని తెలిపారు. క్రిమినల్ ప్రొసీజర్, ఇండియన్ పీనల్ కోడ్ పై అవగాహన కల్పించారు. నేరాలుకు పాల్పడే వారిపై ఎలాంటి సెక్షన్లు ఉపయోగించి కఠిన చర్యలు తీసుకుంటామో తెలిపారు. విద్యార్థు లు, పోలీసులు, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. సమాజంలో మంచి పౌరులుగా ఎదిగి అభివద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.

అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా రంగారావు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు మంగళగిరి పట్టణంలోని రాష్ట్ర అటవీ శాఖ కార్యాలయంలో పదవీ బాధ్యతలు బుధవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్‌కు కృతజ్ఞతలు తెలుతున్నామన్నారు. అటవీ ప్రాంతానికి సంబంధించి ఎక్కువ మంది గిరిజనులు ఎక్కువమంది ఉన్నారో ఆ ప్రాంతాన్ని వారందరినీ కూడా భాగస్వామి చేసి మరి ఎక్కువ ఆదాయం వచ్చేలాగా పంటలు పండించడం కానీ పర్యాటక రంగంలో ఎక్కువ టూరిజం ద్వారా ఆహ్వానించి ఎక్కువ రెవిన్యూ పెంపొందించడానికి కార్పొరేషన్ పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్పొరేషన్ అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

నేడు సోలార్ అవగాహన సదస్సు

ప్రజాశక్తి -పెదనందిపాడు రూరల్

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోలార్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని ఎఇ బి వీరాంజనేయులు బుధవారం తెలిపారు. పెదనందిపాడులోని ఆర్య వైశ్య కళ్యాణమండపంలో పిఎం సూర్యఘర్ కు సంబంధించి తెలియజేస్తామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన చిల్లపల్లి

ప్రజాశక్తి - మంగళగిరి

ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నామినేటెడ్ పోస్టును కేటాయించినందుకు సిఎం చంద్రబాబు, లోకేష్‌కు చల్లపల్లి శ్రీనివాసరావు బుధ వారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తానకు అప్ప గించిన బాధ్యతను పూర్తి స్థాయిలో అభివృద్ధిచేస్తామని జన సేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్, మంగళగిరి నియోజ కవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ చల్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు.

లోకేష్ చొరవతో ఏపీలో పెట్టుబడులు

ప్రజాశక్తి మంగళగిరి

మంత్రి మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ చొరవతో విదేశాల నుంచి ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడి దారులు పరుగులు తీస్తు న్నారని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు అన్నారు. బుధవారం ఉండవల్లిలోని నివాసంలో నారా లోకేష్‌ను తిరుమల శెట్టి కొండలరావు కలిశారు. విదేశీ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులు తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నారా లోకేష్ కు అభినందనలు తెలిపారు. లోకేష్ శాసనసభ్యుడుగా భారీ మెజార్టీతో గెలిచి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే అనేక మార్పులు తీసుకు వచ్చారని అన్నారు. ఇటీవల ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మెరుగైన పని తీరు కనబరిచిన ముగ్గురు పేర్ల జాబితాని విడుదల చేశారని అందులో నారా లోకేష్ పేరు ఉండటం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మంగళగిరి రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా నారా లోకేష్ తీర్చిదిద్దుతారని అందులో ఏ సందేహం లేదని కొండలారావు స్పష్టం చేశారు.

వార్డుల్లో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కమిషనర్ ఆలిం భాష డిప్యూటీ కమిషనర్‌తో కలిసి బుధవారం తాడేపల్లి లోని పద్మశాలియ బజార్, సలాం హోటల్ సెంటర్ ప్రాంతాల్లో పర్యటించి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆర్ టి ఎం ఎస్ స్కానర్లు సరిగా పని చేస్తున్నాయో లేదో దగ్గరుండి పరిశీలించారు. పారిశుధ్య సిబ్బంది ప్రతి ఇంటికి చెత్త తరలించడానికి తమ ఇళ్లకు వస్తున్నారా, లేదా అని ఇంటి ఓనర్ నుండి వివరాలు అడిగి మాట్లాడారు. ప్రతిరోజు, ప్రతిఇంటికి కార్మికులు చెత్త సేకరణకు రావాలని కోరారు. లేనియెడల ప్రత్యేక కాల్ సెంటర్ 7093912653 నెంబర్ కు ఫోన్ చేసి తగు పరిష్కారం పొందవలసిందిగా ప్రజలకు సూచించారు. ఆ అవార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారాన్ని కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

నేటి నుండి గుంటూరు పుస్తక మహోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఏఎల్.బిఇడి కాలేజి ప్రాంగణంలో నవంబర్ 14 నుండి డిసెంబర్ 13 వరకూ గుంటూరు పుస్తక మహోత్సవం నిర్వహిస్తున్నట్లు అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్, విశాలాంధ్ర బుక్‌హౌస్ మేనేజర్ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ మహోత్సవాన్ని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ప్రారంభిస్తారని, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విశాలాంధ్ర విజ్ఞాన సమితి అధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు. 40 రకాల ప్రచురణ సంస్థలు ప్రచురించిన 20వేల పుస్తకాలు అందుబాటులో ఉంటా యన్నారు. ఆర్.కె.నారాయణ్, కుశ్వంత్‌సింగ్, మహాత్మా గాంధీ, నెహ్రూ రచనలు, శ్రీశ్రీ, ఆధ్యాత్మిక, వాస్తు శాస్త్ర గ్రంధాల యాలతోపాటు, సైన్స్ గ్రంధాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, గ్రామర్, డిక్షనరీలు, తెలుగు అకాడమీ పుస్తకాలు, బాలసాహిత్యం, తదితర పుస్తకాలన్నీ ఉంటా యన్నారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 9 గంటల వరకూ ఈ పుస్తక మహోత్సవం ఉంటుందని, పుస్తకాలపై 10శాతం రిబేటు ఉంటుందని తెలిపారు. కావున పుస్తక ప్రియులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. అరసం ఆధ్వర్యంలో డిసెంబర్ 1 నుండి ప్రతి రోజూ సాయంత్రం 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, పుస్తకావిష్కరణలు, విద్యార్థులకు పోటీలు జరుగుతాయన్నారు.

ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-మంగళగిరి : మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. హెల్త్ సెంటర్లో ఓపి సేవలు, ల్యాబ్లో రోజుకి ఎన్ని పరీక్షలు జరుగు తున్నాయి, పరికరాలు పనితీరు, ఫార్మసీలో మందులు కొరత అనే విషయాలను హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ అనూషను అడిగి తెలుసు కున్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్ తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

'దృశ్యకళను ఎలా అర్థం చేసుకోవాలి' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫైన్ ఆర్ట్స్ విభాగం అధ్యాపకులు పులిచెర్ల దేవకాంత్ రచించిన దృశ్యకళను ఎలా అర్థం చేసుకోవాలి నే పుస్తకాన్ని బుధవారం ఉపకులపతి ఆచార్య కె. గంగాధరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైన్ ఆర్ట్స్ అభ్యసించాలనుకునే విద్యార్థులకు ప్రాథమిక అవగాహన కోసం ఈ పుస్తకం ఉపయోగపడుతుందన్నారు. ఆర్ట్స్ కళా శాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత అదనాతన యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ముందుకు దూసుకుపోతున్న సమాజంలో విజువల్ ఆర్ట్స్ ప్రాముఖ్యత తెలియజేసే విధంగా ఈ పుస్తకం ఉందని అన్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత దేవకాంత్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు శేఖర్ బాబు, శ్రీనివాసరావు, జాన్ రత్నబాబు, సి ఎస్ ఆర్ పి ఓ డాక్టర్ ఎం. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఎపి లాసెట్ అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని ఎపి లాసెట్ కార్యాలయంలో బుధవారం రెండవ విడత ఎపి లాసెట్, పీజీ ఎల్. సెట్ 2024 అడ్మిషన్స్ కౌన్సెలింగ్, రిజిస్ట్రేషన్ ప్రక్రియ నోటిఫికేషన్ విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తముగా న్యాయ శాస్త్ర కోర్సుల్లో ప్రవేశాలకు ఏపీ లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్, ఏపీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2024ను జూన్ 09 న నిర్వహించిన విషయం తెలిసినదే. ఈ క్రమంలో భాగంగా రెండవ విడత ప్రవేశాల కౌన్సెలింగ్, రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియ కు సంబంధించిన నోటిఫికేషన్‌ను లా సెట్ అడ్మిషన్స్ కన్వీనర్ ఆచార్య బి.సత్య నారాయణ విడుదల చేశారు. నవంబరు 14నుండి నవంబరు17వరకు వెబ్ కౌన్సెలింగ్,రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియ, అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన నవంబరు 15 నుండి నవంబరు 19 వరకు జరుగుతుందని పేర్కొన్నారు. తదుపరి నవంబరు 20 నుండి నవంబరు 23 వరకూ అభ్యర్థులు వెబ్ ఆప్షన్స్ ద్వారా కళాశాలలను ఎంపిక చేసుకోవచ్చని, వెబ్ ఆప్షన్స్‌లో మార్పులకై నవంబరు 24 అవ కాశం కల్పించినట్లు తెలిపారు. నవంబరు 26 న అడ్మిషన్స్ అలార్ట్ మెంట్స్ జరుగుతుందని నవంబరు 27 నుండి నవంబరు 29 వరకు అర్హత పొందిన అభ్యర్థులు తమకు కేటాయించిన కళాశాల లలో స్వయముగా హాజరు కావాలని ఆచార్య బి.సత్యనారాయణ తెలియజేశారు.

పవర్ లిఫ్టింగ్‌లో తనూశ్రీకి మూడు బంగారు పతకాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో తెనాలి శ్రీరావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని ధనాల తనుశ్రీ మూడు బంగారు పతకాలు సాధించింది. నవంబరు 8 నుంచి 10 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు విజేతలుగా నిలిచారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయని షేక్ మౌలాబి బుధవారం తెలిపారు. తనుశ్రీ జగ్గయ్యపేట లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో జరిగిన క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సబ్ జూనియర్, సీనియర్ 84 కేజీల విభాగంలో బ్యాక్ స్క్వాడ్ 55 కేజీలు, బెంచ్ ప్రెస్ 85 కేజీలు, డెడ్ లిఫ్ట్ 85 కేజీల విభాగంలో బంగారు పతకాలు కైవసం చేసుకుందని అన్నారు. అంతేకాకుండా భీమవరంలో నిర్వహించిన మళ్ళకంబ్ పోటీల్లో శ్రీవిద్య, సిహెచ్ కావ్య సాయిసుధా అమృత, ఇంద్ర నాయక్, ఎస్ కె సుహానా, కె శివయ్య, డి చైతన్య, గాజువాక ఆత్మకూరులో జరిగిన నెట్ బాల్ పోటీల్లో పమిడి శ్రీ గణేష్, సత్యవాణి, ఎడ్ల తరుణ్, ఎస్ డి సాహిర, నక్కపల్లిలో జరిగిన హాకీ పోటీల్లో చందన పాల్గొన్నారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు టి ప్రసాద కుమారి, కొడాలి గోవర్ధన, ఎన్సిసి అధికారి పరిశా సర్దార్ తెలిపారు. క్రీడాకారులకు ధ్రువపత్రాలు ప్రధానంచేసి అభినందించారు.

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, తదితరులు

సెయింట్ ఆన్స్‌లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స మహిళా కాలేజిలో యుజి, పిజి విద్యార్థినులకు ఐఎల్ఎం మేనేజ్‌మెంట్ వారిచే ఉపాధి ఎంపికలు నిర్వహించారు. ఐఎల్ఎం డైరెక్టర్లు రోనిలా కేలరీ, టి.సంజయ్ సుబ్రహ్మణ్యం, పాసా, హెచ్ఆర్ మేనేజర్ సోమప్ప, కోఆర్డినేటర్లు పాల్గొని విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఎంపికల్లో 51 మంది పాల్గొనగా, అందరూ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, కాలేజి ఉపాధి అధికారి డాక్టర్ జె.ప్రతాప్‌రెడ్డిని ప్రిన్సిపల్ అభినందించారు.

హజ్ యాత్రికుల సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్యే నసీర్

ప్రజాశక్తి-గుంటూరు : హజ్ యాత్రికుల సమస్యలను ప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కరించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. బుధవారం రెండోరోజు శాసన సభ సమావేశాల్లో నసీర్ మాట్లాడుతూ రాష్ట్ర నుండి 3900 మంది ప్రతి సంవత్సరం హజ్‌యాత్రకు వెళుతున్నారని వారికి తగిన సౌకర్యాలు అందించాలన్నారు. రాష్ట్ర విభజన తర్వాత టిడిపి ప్రభుత్వం కడపలో హజ్ హౌస్ నిర్మించిందని, అలాగే గన్నవరం విమానాశ్రయం నుండి హజ్ యాత్రకు బయలుదేరే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నందు వల్ల గన్నవరంలో కూడా హజ్ హౌస్ నిర్మించాలన్నారు. డైరెక్ట్ విమానాలు లేక యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గన్నవరం నుండి డైరెక్ట్ విమానాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో హజ్ యాత్రకు ప్రకటించిన సబ్సిడీ నేటికీ జమ కాలేదని, కావున జమయ్యేలా చూడాలని కోరారు.

పీకలవాగు పొంగకుండా నివారణ చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

పీకల వాగు వర్షాకాలంలో పొంగి, బుడంపాడులోని పొలాల్లోకి వెళ్లకుండా తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుడంపాడు వద్ద పీకల వాగు పొంగి పొలాల్లోకి వస్తుందని స్థానికుల ఫిర్యాదు మేరకు బుధవారం కమిషనర్ పరిశీలించి, వాగు పొంగకుండా ప్రహరీ నిర్మాణం, పూడిక తీతలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగుపై ఉండే కల్వర్ట్‌ల దగ్గర వారానికి ఒకసారి శుభ్రం చేయించాలని ప్రజారోగ్య అధికారులను, కల్వర్ట్‌లు అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలన్నారు. వాగులో ఎక్కడైనా వ్యర్థాలు నిలిస్తే జెసిబిల ద్వారా ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. బుడంపాడులో త్రాగునీటి సరఫరా వాల్వ్ పిట్లు అశుభ్రంగా ఉండడం, డ్రైన్ పొంగి నీరు పిట్‌లో కలవడం చూసి సదరు వాల్ ఆపరేటర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండ్రోజుల్లో పిట్‌లు షిఫ్ట్ చేయకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని, త్రాగునీటి కాలుష్యం జరిగే ప్రమాదం ఉన్న ఇటువంటి పనులను ఎందుకు పెండింగ్‌లో ఉంచుతారు అని ఇంజినీరింగ్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. అలాగే బుడంపాడులోని శ్మశానంకు కాంపౌండ్ వాల్, ఫ్లాట్ ఫారం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏఈని ఆదేశించారు. అనంతరం జిటి రోడ్‌లో చేపట్టిన ప్యాచ్ వర్క్‌లను పరిశీలించి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు ఉండాలని, నిర్దేశిత గడువు వరకుచేపట్టిన పనులకు కాంట్రాక్టర్ భాధ్యత వహించాలని ఆదేశించారు. పర్యటనలో ఈఈలు కోటేశ్వరరావు, సుందరరామిరెడ్డి, డిఈఈలు మధు, సతీష్, రేట్ పెయర్స్ అసోసియేషన్ నారయణ రెడ్డి,ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

రూ.1.50 లక్షల గంజాయి స్వాధీనం

ఐదుగురు విక్రేతలు అరెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక స్వర్ణభారతి నగర్‌లో గంజాయి అమ్ముతున్న ఐదుగురు నిందితుల్ని బుధవారం సౌత్ డిఎస్‌పి మల్లిఖార్జునరావు పర్యవేక్షణలో, నల్లపాడు సిఐ కె.వంశీధర్, ఎస్ఐ పి.జనార్ధన్ అరెస్ట్ చేసి, రూ.1.5లక్షల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో డిఎస్‌పి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ గత కొంత కాలంగా మద్యం, గంజాయికి వంటి చెడు వ్యసనాలకు అలవాటుపడి, కష్టపడకుండా గంజాయి అమ్మి డబ్బులు సంపాదించాలని వైజాగ్ దగ్గర లంబసింగి వెళ్లి అక్కడ గుర్తు తెలియని వ్యక్తుల నుండి గంజాయి, లిక్విడ్ గంజాయి కొని తెచ్చుకొని వారు తాగుతూ, తెలిసిన వారికి స్వర్ణభారతి నగర్ 12వ లైన్‌లో నివశించే మహిళ ద్వారా విక్రయిస్తూ ఆ డబ్బులతో జల్సాలు చేస్తున్న వారిని దాడులు నిర్వహించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుల్లో స్వర్ణభారతి నగర్‌కు చెందిన షేక్.అబ్దుల్ రహమాన్, పర్చూరు మండలం, అన్నంబొట్లవారిపాలెంకు చెందిన చెన్నుపాటి లోకేష్ సాయి, స్వర్ణభారతి నగర్‌కు చెందిన మలకతాళ్ల సాయి, శ్రీనగర్‌కు చెందిన పోలూరి దేవరాజు ఆనంద్, స్వర్ణభారతి నగర్ కు చెందిన చిలుముల కరిష్మా ఉన్నట్లు వెల్లడించారు. అలాగే మరో 9 మంది గంజాయి సేవిస్తున్న వారినీ అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుండి 2750 గ్రాముల గంజాయి, 37 ప్లాస్టిక్ డబ్బాలలో 555 గ్రాముల లిక్విడ్ గంజాను స్వాధీనం చేసుకున్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి, సిఐ తదితరులు

అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలి

పెదకాకాని మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు చేసిన మౌలిక సౌకర్యాల అభివృద్ధి పనులు వెంటనే పూర్తి అయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. బుధవారం పెదకాకాని మండలంలోని పెదకాకాని, కొప్పురావూరు, ఉప్పలపాడు గ్రామాల్లో పర్యటించారు. పెదకాకానిలో అంగన్వాడీ కేంద్రంలో నిర్మిస్తున్న రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ల నిర్మాణాన్ని, పోషణ్ వాటికకు గుర్తించిన స్థలాన్ని పరిశీలించారు. ప్రీస్కూల్ చిన్నారులకు ఇంగ్లీష్ అక్షరాలు, రంగులు గుర్తించటంలో వారి సామర్థ్యాలను పరీక్షించారు. కేంద్రంలోని సరుకులు, సంపూర్ణ పోషణ, బాలామృతం కిట్ల సరుకులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాలకు సక్రమంగా సరుకులు సరఫరా అయ్యేలా సూపర్వైజర్లు, ఐసీడీఎస్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పెదకాకానిలో పుష్పరాజ్ కాలనీలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. జిల్లాలో పల్లే పండుగలో భాగంగా ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరు చేసిన సీసీ రోడ్డు, కాల్వల నిర్మాణ పనులు పూర్తి చేసిన అన్లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. పెదకాకానిలో శివాలయం వీధిలో రహదారి ప్రక్కన మాంసం అమ్మకాల దుకాణాల వలన భక్తులు ఇబ్బంది పడుతున్నారని, పుష్పరాజ్ కాలనీ, బండ్లమూడి కాలనీ, శంకూరివారి పేటలోని ఎస్సీలకు స్మశనవాటికకు స్థలం కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ మాంసం విక్రయ దుకాణాలను తొలగించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఎస్సీల స్మశనవాటికకు స్థలం కేటాయింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. కొప్పురావూరులో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్న పశువుల పాకను కలెక్టర్ పరిశీలించి, లబ్ధిదారులకు చెందిన పశువుల వివరాలు, వాటి పాల ద్వారా వస్తున్న ఆదాయం గురించి తెలుసుకున్నారు. కొప్పురావూరులో కుక్కలు, కోతుల బెడదా ఎక్కువుగా ఉందని, గ్రామం సమీపంలో ఉన్న పొగాకు ఫ్యాక్టరీ వలన కాలుష్యం వస్తుందని స్థానికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే రాజధాని ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న రైల్వేలైను గ్రామం మధ్యలో నుంచి వెళ్ళేలే ఎలైన్మేంట్ ఉందని, ఇప్పటికే విజయవాడ వైపునకు వెళ్ళే రైల్వే లైను గ్రామం లోంచి వెళ్ళుతుందని, అవకాశం ఉంటే నూతనంగా ఏర్పాటు చేసే రైల్వేలైను ఎలైన్మేంట్ మార్చాలని కోరారు. పొగాకు ఫ్యాక్టరీకి సంబంధించి కాలుష్య నియంత్రణ అధికారులతో తనిఖీ చేయిస్తామన్నారు. రైల్వే లైనుకు సంబంధించి గ్రామానికి రాక పోకలు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆర్వోబీలు, ఆర్‌యూబీలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. తర్వాత కలెక్టర్ ఉప్పలపాడు జెడ్పీ హైస్కూల్లో రూఫ్ టాప్ రైయిన్ వాటర్ హార్వేస్టింగ్ స్టక్చర్ నిర్మాణాన్ని పరిశీలించారు. డిల్లీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థిని, వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. హైస్కూల్‌కు వెళ్ళే దారి సక్రమంగా లేదని, రోడ్డు నిర్మించాలని కోరగా, జెడ్పీ, మండల పరషత్ నిధులతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో జెడ్పీ సిఇఒ జ్యోతి బసు, డ్వామా పీడీ శంకరరావు, పంచాయితీరాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య, ఆర్డీవో శ్రీనివాసరావు, ఎమ్మార్వో కష్ణకాంత్, ఎంపీడీవో రమావత్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొప్పురావురులో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఉత్తమ ఉపాధ్యాయుల్ని అభినందిస్తున్న డిఇఒ, ఇతర అధికారులు

ఉర్దూ ఉత్తమ ఉపాధ్యాయులకు డిఇఒ అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డు పొందిన జిల్లాకు చెందిన నులకపేట ఎంపిపి స్కూల్ ఉపాధ్యాయులు అహ్మదున్నీసా, గుంటూరు అహ్మద్ నగర్ ఉర్దూ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు ఆర్.నాగమణి, గుంటూరు, సంగడిగుంటలోని ఉర్దూ స్కూల్ ఉపాధ్యాయురాలు షేక్.రిజ్వానా బేగంను జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక, ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఎండి.ఖాసిం బుధవారం డిఇఒ కార్యాలయంలో అభినందిం చారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ అవార్డులు పొందిన ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పనిచేయాలని అన్నారు. ఉర్దూ భాషా అభివృద్ధికి కృషి చేయాలని ఖాసిం అన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ ఖుద్దూస్, మైనార్టీ టీచర్స్ నాయకులు సయ్యద్ ఇషాక్, జిలానీ పాల్గొన్నారు.

ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత సౌజన్యకు సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు పొందిన గుంటూరు ప్రభుత్వ బాలికల కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ భూమిరెడ్డిగారి సౌజన్యను ప్రిన్సిపాల్ జి.సునీత, అధ్యాపకులు అభినందించారు. బుధవారం కళాశాలలో సౌజన్యకు అభినందన సభ నిర్వహించారు. తమ కళాశాల అధ్యాపకురాలు రాష్ట్ర స్థాయిలో అవార్డు పొందటం కళాశాలకు గర్వకారణం అన్నారు. డాక్టర్ సౌజన్య అధ్యాపకురాలిగానే కాకుండా ప్రభుత్వ ఇంటర్మీడియట్ ఆంగ్ల పుస్తకాల రచయితల కమిటీ సభ్యురాలిగా గుర్తింపు పొందారన్నారు. డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ ఈఏడాది కూడా ప్రభుత్వ ఇంటర్మీడియట్ ఆంగ్ల అచ్చు పుస్తకాల రచయితల కమిటీలో సభ్యురాలుగా తీసుకోవడం గర్వకారణంగా, బాధ్యతగా భావిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు సౌజన్యకు శాలువా, జ్ఞాపిక అందచేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సిహెచ్ పద్మ, అనురాధ, కే.పద్మ, కె.విజయ, బి.జయశీల తదితరులు పాల్గొన్నారు